రాజీనామా ఇచ్చిన కాంగ్రెస్‌పార్టీ సభ్యులు —3-వ పేజీ

కృష్ణరావుగారి జీవిత గాథ —3-వ పేజీ

ఆంధ్రపత్రిక.

316426

భారతసమస్య: రష్యన్ వ్యాఖ్య —4-వ పేజీ

కాంగ్రెస్ లక్ష్యం వివరణ —2-వ పేజీ

The Andhra Patrika, Madras. | Regd. No: 1118. Vol 32. TUESDAY. 26th June, 1945. No. 72. వెల ఒకఅణా. | Founder : K. Nageswara Rao.

రాజప్రతినిధి భవనంలో నాయకులసభ ప్రారంభం

రాజప్రతినిధితో కాంగ్రెస్, లీగ్ అధ్యక్షుల సంభాషణలు

సభలో పాల్గొనుటకు ఉభయుల నిర్ణయం

ఆజాద్‌తో 90 నిమిషాలు: జిన్నాతో 100 నిమిషాలు

సిమ్లా, జూన్ 24: వైస్రాయితో సంభాషించి రాష్ట్రపతి ఆజాద్ బయటికి రాగానే పత్రికాప్రతినిధులు ఆయనవద్దకు చేరారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అభిప్రాయాలను రాజప్రతినిధికి వ్యక్తపరిచానని ఆజాద్ పత్రికాప్రతినిధులకు తెలియజేశాడు. సంభాషణ చాలా స్నేహపూర్వక వాతావరణంలో జరిగిందనీ, తన అభిప్రాయాలను వేవెల్ ఓపికగా విన్నాడనీ కూడా ఆజాద్ అన్నాడు.

వైస్రాయికి ఏవైనా యోచనలు ప్రతిపాదనలు చేశారా అని ప్రశ్నించగా, తమ ఇష్టాగోష్ఠిలో జరిగిన చర్చవివరాలను ఇప్పట్లన బయలుపెట్టడానికి వీల్లేదని ఆజాద్ అన్నాడు. సుస్పష్టంగా, అసందిగ్ధంగా కాంగ్రెస్‌పరిస్థితిని వేవెల్‌కు తాను స్పష్టపరిచానని కూడా ఆజాద్ ఉద్ఘాటించాడు.

నిర్మాణాత్మక దృక్పథంతో పరిశీలన

వైస్రాయి భవనంనుంచి తిరిగి రాగానే ఇండియన్ అసోసియేటెడ్ ప్రెస్ రాజకీయ విలేఖరి దర్శించగా ఆజాద్ ఇలా తెలియజేశాడు!

"కాంగ్రెస్ నిర్మాణాత్మక దృక్పథంతో యీ సిమ్లా సమావేశంలో పాల్గొనబోతున్నది. వైస్రాయితో జరిగిన సమాలోచనలలో గాని, యీ సమావేశంలో గాని మేము చేయబోయే సూచనలన్నీ నిర్మాణాత్మకదృక్పథాన్ని అనుసరించే ఉంటవి.

కాంగ్రెస్ అధ్యక్షుడు ఉత్సాహంగా తుడై ఉన్నాడు. వైస్రాయి వేవెల్‌తో జరిపిన సమాలోచన సంతృప్తికలిగించినట్లే ఆజాద్ కవళికలను బట్టి నేను తెలుసుకున్నాను.

ఆజాద్ లేపు నాయకుల సమావేశానంతరంతిరిగి వైస్రాయిని కలుసుకోవచ్చు.

కాంగ్రెస్ అధ్యక్షుడును 90 నిమిషాల సేపువైస్రాయి వేవెల్‌తోగంటన్నరా జరిపాడు. వైస్రాయి నేడిచ్చిన ప్రసంగం విషయంలో కాంగ్రెస్‌వారందరికీ కలిగిన అనుమానాలను, అపోహలను గురించి ఆజాద్ లార్డు వేవెల్‌కు వివరించాడు.

కాంగ్రెస్ నిర్మాణాత్మకవిధానాన్ని అవలంబించబోతున్నదనీ. విధ్వంసక వ్యాఖ్యానాన్ని చేయదనీ వేవెల్‌కు ఆజాద్ సువ్యక్తం చేశాడు.

వైస్రాయి ఇచ్చిన సమిధ్యమని ఏ విధంగా చెప్పకపోయినప్పటికి, ఆజాద్ అభిప్రాయాలను బహు జాగ్రత్తగా విన్నాడు. కాంగ్రెస్ అధ్యక్షుడు చేసిన సూచనలను జాగ్రత్తగా పరిశీలించుకుంటానని వేవెల్ ఆజాద్‌తో అన్నాడనికూడా తెలుస్తున్నది.

రాష్ట్రపతిఆజాద్ వైస్రాయిని రెండోసారి చూడబోవడం గమనార్హమైన విషయమేనని రాజకీయపరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

ఆజాద్ వైస్రాయివద్దకు రెండోసారి చూడబోవడంవల్ల ఈ 'రౌండ్' టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయడానికి కాంగ్రెస్ సిద్ధంగా వున్నట్లు సూచించబడుతున్నదని కాంగ్రెస్‌వర్గాల అభిప్రాయం.

జిన్నాతో 100 నిమిషాలు

సిమ్లా, జూన్ 24; జిన్నా వైస్రాయి సంభాషణలు గంటా, 40 నిమిషాలసేపు జరిగినవి. వైస్రాయి భవనంనుంచి తిరిగివచ్చిన వివరాలన్నిటినీ జిన్నా సిమ్లాసభకు ఆహూతులైవచ్చిన లీగ్ ప్రతినిధులందరికీ తెలియజేశారు. రేపుజరిగే సమావేశంలో ముస్లిం లీగు వైఖరి ఎలావుండవలసిందీ కూడా చర్చించుకున్నారు.

24 తేదీ ఉదయం జిన్నా గారు నవాబ్‌జాదా లియాఖత్ అలీఖాన్ గారితో, సర్ నాజిముద్దీన్‌తో, సర్ ఘులామ్ హుస్సేన్ హిదాయతుల్లాతో సమాలోచన జరిపారు. హుస్సేన్ ఇమామ్, సర్ మహమ్మద్ సాదుల్లాగారలు ఆలస్యంగా వచ్చినకారణంచేత వీరు యీచర్చలలో పాల్గొనడానికి వీల్లేకపోయింది.

బాబూరాజేంద్రప్రసాదు 1-45 నిమిషాల సేపు సంభాషణ జరిపి వైస్రాయి భవనంనుంచి బయటికి రాగానే అక్కడ చేరిన జనబ్రహ్మాండంగా హర్షధ్వానాలు చేయసాగారు. నేరుగా హోటలుకు తిరిగివచ్చిన మీదట, లీగ్ ప్రతినిధులతో సమాలోచన జరిపారు.

లీగు కార్యవర్గ సమావేశం జరగదు

లీగ్ ప్రతినిధులందరూ 25 వ తేదీన జరిగే నాయకుల సమావేశంలో పాల్గొనబోతున్నారు. ఈ సమావేశంలో వివరాలన్నీ పూర్తిగా తేలేవరకూ ముస్లిం లీగ్ కార్యవర్గ సమావేశం జరపవలసిన అగత్యం లేదని నిర్ణయించుకున్నారు.

25 వ తేదీన నాయకుల సమావేశం కొనసాగినప్పుడూ మే జరగి మరసటిరోజుకు వాయిదాపడవచ్చు. (2-వ పేజీలో)

గాంధిజీవినా మిగిలిన ఆహూతులు అందరూ హాజరైనారు

పత్రికా విలేఖరులకు లార్డు వేవెల్ విందు

సిమ్లా, జూన్ 25: రాజప్రతినిధిభవనములో నాయకులసభ నేడు 11-30 గంటలకు ప్రారంభమైనది. గాంధిజీ మినహా మిగిలిన ఆహూతులందరూ హాజరైనారు.

ఆహూతు లందరినీ పరామర్శించి, కరస్పర్శగావించిన పిమ్మట రాజప్రతినిధి వేవెల్ కొంచెం దూరంగా నిలబడిఉన్న పత్రికా విలేఖరులను సమీపించి 'మిత్రప్రచార' ప్రాధాన్యంగురించి హెచ్చరిక చేసినారు.

సమావేశము 1 గంటవరకూ జరిగింది. విరామంకొరకు 2-30 వరకూ వాయిదావేసినారు.

తిరిగి 2-30 కు సమావేశము ప్రారంభమైనది.

అయిదు గంటలదాకా సమావేశము జరిగింది

రాజప్రతినిధినుండి గాంధిజీకి మరొకలేఖ

మొదటిలేఖ వివరాలు

సిమ్లా, జూన్ 25: గాంధీజీ నుకొంనేడు అతిప్రశాంతంగా ఉంది. అయితే ప్రభుత్వ యీనిఫారము దుస్తుల ధరించిన బంట్రోతు ఒక పెద్ద కవరు పట్టుకొని రావడంతో కొంత సంచలనం కలిగింది. రాజప్రతినిధివద్దనుంచి ఈ జాబు వచ్చినట్లు తెలుస్తున్నది. గాంధీజీ సిమ్లా వచ్చిన తరువాత వేవెల్‌నుంచి వచ్చిన రెండవ ఉత్తరం ఇది.

నిన్న సమావేశం పూర్తి అయినతరువాత రాజప్రతినిధినుంచి ఒకలేఖ వచ్చింది. నేటి సమావేశమునకు హాజరు కావాలనన్న గాంధిజీ కోరికను అంగీకరిస్తూ రాజప్రతినిధ ఆ లేఖను వ్రాసినట్లు తెలుస్తున్నది.

యుగోస్లావ్ సేనల ఉపసంహారం

ఫీల్డుమార్షల్ అలెగ్జాండరుతో చేసుకొన్న ఒప్పందల ప్రకారం మార్షల్ టిటోగో, కైకా, సియామ్, స్లోవీన్ విట్టోరల్ ప్రాంతాలనుంచి యుగోస్లావ్ సేనలు ఉపసంహరించుకోవాలని ఉత్తరువు చేశాడు. ఆప్రాంతాల విమోచనసంఘాలవారందరూ మిత్రసైనిక అధికారులతో కలసి మెలసి పనిచేయాలనికూడా ఆదేశము విజ్ఞప్తి చేశాడు.

ఆహూతుల ఆగమనం

సిమ్లా, జూన్ 25: ఇవ్వాళ బాగా పొద్దున్నే వైస్రాయి విడిది చెలుపలిగేట్ల వద్దనున్నే జనం సమూహాలుగా చేరారు. సమావేశానికి ఆహూతులైన నాయకులు ఒక్కరొక్కరుగాను ఇద్దరు ముగ్గురు కలిసి వస్తూంటే జనసమూహాలలో హర్షోత్సాహాలు వెల్లివిరిశాయి.

వైస్రాయి విడిదివద్దకు మొట్టమొదట వచ్చినది కేంద్రశాసన సభలో యూరోపియను బృందం నాయకుడు సర్ హెన్రీ రిచర్డ్ సన్. ఆయన వెనుక పంజాబు ప్రధాని మాబక్ ఖిజర్ హయ్యాత్ ఖాన్ తివానావచ్చాడు. ఈయన కారులోవచ్చాడు. కేంద్ర శాసన సభలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు భులాభాయ్ దేశాయ్ వచ్చిన వారిలో నాల్గవ స్థానం వహించాడు. ఆయన రావడంతో జనసమూహాలలో హర్షం చెలరేగింది. ఆ హడావిడిలో ఆయనా, రాజాగోపాలాచారీ గట్టిస్సుగా లోపలికి వెళ్లిపోయారు. వాయవ్య సరిహద్దు రాష్ట్ర ప్రధాని డాక్టరు ఖాన్‌సాహెబ్ అంతకూరం నడిచిరావడం ప్రత్యేకంగా సమూహాల దృష్టిని ఆకర్షించింది. ఆయనతర్వాత కేంద్ర శాసనసభలో సేమనలిస్టు పార్టీ నాయకుడు పి. ఎన్. బానర్జీవచ్చాడు. తర్వాత సిక్కు నాయకుడు మాస్టర్ తారాసింగ్ పెద్ద ఊరేగింపులో వచ్చారు. సిక్కులు యథాని ధారాలూ, కృపాణాలూ ధరించి, కొండా ఎనుకవేసి ఆయనను తీసుకువచ్చారు.

ఆయన వచ్చినసందడి రగ్గితగ్గకముందే కాంగ్రెస్ అధ్యక్షుడు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ నాయకత్వాన కాంగ్రెస్ ప్రతినిధివర్గం వచ్చింది. మధ్యరాష్ట్రాల మాజీ ప్రధాని పండిత రవిశంకర్ శుక్లా, సంయుక్తరాష్ట్రాల మాజీ ప్రధాని పండిత గోవిందవల్లభపంత్, బొంబాయి మాజీ ప్రధాని బాలగంగాధర్ ఖేర్ స్టేటుకౌన్సిల్‌లో కాంగ్రెసుపార్టీ నాయకుడు రాజ బహదూర్ గోవిందలాల్ శివలాల్, మోతీలాల్, బీహార్ మాజీ ప్రధాని శ్రీ కృష్ణ సిన్హా ఆ వర్గంలో ఉన్నారు.

కాంగ్రెసు ప్రతినిధివర్గం రావడంతో జనసమూహాలలో హర్షోత్సాహాలు వెల్లివిరిశాయి.

అనంతరం, ముస్లిం లీగు అధ్యక్షుడు మహమ్మదాలీ జిన్నానాయకత్వాన లీగు ప్రతినిధివర్గం వచ్చింది. కేంద్రశాసనసభలో లీగుపార్టీ ఉపనాయకుడైన నవాబ్‌జాదా లియాకత్ అలిఖాన్, స్టేట్‌కౌన్సిల్‌లో లీగుపార్టీ నాయకుడు హుస్సేన్ ఇమామ్, అస్సాంప్రధాని సర్ మహమ్మద్ సాదుల్లా, సింధుప్రధాని సర్ గులాం హిదాయతుల్లా, బెంగాల్ మాజీప్రధాని సర్ నజీముద్దీన్ వచ్చారు.

ముస్లిం లీగు వలంటీర్లు జిన్నాను కెనిల్ హోటల్‌నుంచి ఉత్సవంతో తీసుకొచ్చారు. వీరితోకూడ జనసమూహాలలోహర్షం చేసింది.

చివరికి ఒరిస్సా మాజీప్రధాని పల్లాకి మిశ్రా మహారాజా, షెడ్యూల్డ్ జాతుల ఫెడరేషన్ అధ్యక్షుడు రావుబహదూర్ నివరాజ్ వచ్చారు.

సిమ్లాసభలో గాంధిజీ పాల్గొనడములేదు

సమావేశం ముగిసేవరకూ ఉండమని వేవెల్ కోరిక

రాజప్రతినిధితో 2 గంటలూ, వేవెలుసతితో అర్ధగంట సంభాషణలు

["ఆంధ్రపత్రిక" విలేఖరి]

సిమ్లా, జూన్ 25: "సవర్ణహిందువులు" అని రాజప్రతినిధి తన బ్రాడ్‌కాస్ట్ ప్రసంగములో వాడినందుకు గాంధిజీ ఆక్షేపణ తెలిపినారు. ఆ విషయంమీద ఉత్తరప్రత్యుత్తరాలు జరిగినవి. తిరిగి నిన్నటి సమావేశములో కూలంకషంగా చర్చించారు. సమాధానము కుదరలేదు. అందుచేతనే గాంధిజీ నేటి సభకు హాజరుకావడంలేదు. నాయకుల సభలో పాల్గొనరు. ఈ నిర్ణయం 24, 25 రాత్రి జరిగింది.

గాంధిజీ అభిప్రాయాన్ని అంగీకరిస్తే జిన్నాగారితో పేచీ వస్తుంది. ఈ విషమపరిస్థితిని వేవెల్ ఊహించకపోలేదు. అసలు గాంధిజీ సిమ్లాకువస్తే ఆ తరువాత అన్ని వ్యవహారాలూ తేల్చుకోవచ్చునని వైస్రాయి తలంచినాడు.

కాని గాంధిజీ ఆచిలో సూచించినప్పుడే వేవెల్ మార్చుకొనిఉంటే సభలో పాల్గొనకుండుటకు జిన్నా సాహసించేవాడు కాడని విషయజ్ఞులు భావిస్తున్నారు. ఇంతప్రధాన విషయంమీద రాజప్రతినిధి తన సహజ స్థైర్యాన్ని చూపకపోయినాడని అందరు అనుకుంటున్నారు.

గాంధిజీ సభలో పాల్గొనకపోయినా ఇతర కాంగ్రెసు ఆహూతులు అందరూ కార్యవర్గ నిర్ణయాన్ని అనుసరించే హాజరవుతున్నారు.

"అటు పండూకాదు. ఇటు పచ్చీకాదు. మధ్యరకంలోఉంది." అని నేటి సభలో పాల్గొంటున్న ఒక ప్రముఖనాయకుడు "సడాసీ పంచ్చా" అన్న నాప్రశ్నకు సమాధానం చెప్పినాడు. ఈ సమాధానం చాలా భావగర్భితంగా ఉంది.

మరికొన్ని వివరాలు

సిమ్లా, జూన్ 24: గాంధీ మహాత్ముడు నాయకుల సమావేశముకు హాజరుకాడని తెలుస్తూ ఉంది. నాయకుల సభ పూర్తి అయ్యేవరకున్నూ ఆయన సిమ్లాలోనే ఉంటాడు. ఎవరికి సలహా కావలసినా ఆయన సలహా చెపుతాడు.

మహాత్ముడు రెండు గంటలసేపు రాజప్రతినిధితో సంభాషించినాడు. ఆ సంభాషణలో ఆయన కాంగ్రెసు ప్రతినిధినికాను అనిన్ని అంతేకాకుండా కాంగ్రెసు అధ్యక్షుడు మౌలానా ఆజాద్‌గారూ ఆజాద్ సమావేశములో పాల్గొంటారు. కాబట్టి తాను పాల్గొనవలసిన అవసరములేదనిన్ని. అయితే సిమ్లాలోనే ఉండిపోయి

(2 వ పేజీ చూడుడు)

బాపట్ల వ్యవసాయ కళాశాల జూలై 16-వ తేదీన ప్రారంభము

రామమూర్తిగారు ప్రారంభోత్సవం జరుపుతారు

చెన్నపురి, జూన్ 25: బాపట్ల వ్యవసాయ కళాశాల ప్రిన్సిపాల్‌గ ప్రస్తుతం కోయంబత్తూరులో ధాన్యం స్పెషలిస్టుగా నున్న సి. ఆర్. శ్రీనివాస అయ్యంగారిని మద్రాసు ప్రభుత్వంవారు నియమించారు. వీరు బహుశః జులై 1 వ తేదీన చార్జీ తీసుకోవచ్చు. శ్రీ శ్రీనివాస అయ్యంగారు 20 ఏండ్లుగా పచ్చిమ గోదావరిజిల్లా మారుతేరు ఫారంలోఉండి ఉపయోగకరమైన పరిశోధనలు చేసియున్నారు. వీరి జీతం 800 నుంచి 1000 దాకా ఉంటుంది.

వ్యవసాయశాఖా డైరెక్టరు రా. బ. డా. బి. వి. నాథ్ గారు గతవారం కోయంబత్తూరు కళాశాల విద్యార్థులను తీసుకొని మొన్న మద్రాసు వచ్చారు. ఇవాళ ఖుర్దారోడ్ పాసెంజరులో బాపట్ల కళాశాల భవనాలకు జిల్లాబోర్డు అధ్యక్షులనుండి వప్పగింతలు చేసుకోవటానికి ఇతర సన్నాహాలు చెయ్యటానికి బాపట్ల వెడుతున్నారు. కోయంబత్తూరు కళాశాలలో ఆంధ్రవిద్యార్థులకు స్థానమున్నటులే బాపట్ల కాళేజీలో కొందరు అరవ విద్యార్థులనుకూడా చేర్చుకొని మొత్తం రెండుకళాశాలల్లోనూ వెయ్యిమైగా వచ్చిన దరఖాస్తులలో 192 నుండిని చెరిసగంగా సర్దుతారు. బాపట్ల కళాశాల ఉపాధ్యాయవర్గ నియామకాలు రెండుమూడు రోజుల్లో ఖాయంగా తేలిపోగలవు. కళాశాల హంగులన్నీ డెప్టీ డైరెక్టరు సీతారాముడుగారు చూస్తారు. ఆంధ్ర విశ్వవిద్యాలయ సిండికేటువారు ఈ కళాశాలను ఆంధ్ర వ్యవసాయ కళాశాలగా నామకరణం చెయ్యవలెనని తీర్మానించారు. కాని ప్రభుత్వాధికారులు దీనిని బాపట్ల వ్యవసాయ కళాశాల అనే నామకరణం చేశారు.

కళాశాల ప్రారంభోత్సవం జులై 16 తే అన్నయిజరు శ్రీ కొండా రామమూర్తి గారిని జరపవలసిందిగా ఆహ్వానించారు. ప్రస్తుతం వారు ఊటీలో ఉన్నారు. 30 తే ప్రాంతాల మద్రాసుకు రావచ్చు.

డైరెక్టరు నాథ్‌గారు కోయంబత్తూరులో ఉండగా విశాఖపట్నంజిల్లా, రాయలసీమ యితర ఆంధ్ర మండలాల్లో పండ్ల అభివృద్ధి ప్రణాళికలగూర్చి చర్చించారు.

ఆంధ్ర పత్రికకు డైరక్టరుగారి సమాధానం

వ్యవసాయ శాఖా డైరక్టరు రా. బ. డాక్టర్ బి. వి. నాథ్ గారు జూన్ 15 వ తేదీన బాపట్ల వ్యవసాయ కళాశాల సందర్భమున ఆంధ్రపత్రిక [వ్రాసినసంపాదకీయమునకు సమాధానముగా ఇట్లు వ్రాయుచున్నారు:—

"మీరు బాపట్ల వ్యవసాయ కళాశాల సందర్భమున 15 వ తేదీన వ్రాసిన సంపాదకీయములో రెండు ప్రశ్నలు వేసియున్నారు. ప్రథమతః బాపట్ల కళాశాలకు మాచవరం ఫారమునుగల భూరమును, విద్యార్థుల ఇబ్బందులను గూర్చి మీరు ప్రస్తావించియున్నారు. ఇందునిమిత్తము కొన్ని బస్సులు ఏర్పాటు చేయగలమని తమకు విన్నవించుకొనుచున్నాను. అవసరమైనప్పుడల్లా వాటిపై విద్యార్థులు పోవుచు వచ్చుచు ఉండగలరు.

రెండవ హంశము; ఇప్పటి హైస్కూలు భవనములలో కళాశాల పెట్టిన హైస్కూలు విద్యార్థు లేమికావలెనని అన్నారు. ఈ సంవత్సరమే ఆ స్కూలుభవనములలోనే కళాశాల ప్రారంభోత్సవము కావలెనని ఉవ్విళ్లూరుచున్న బాపట్ల పౌరులకే రెండవ హంశమును వదలివేయుచున్నాను.

లీగ్‌వర్గాల చిరాకు

సిమ్లా జూన్ 24: కాంగ్రెసు నాయకులూ మౌలానా ఆజాద్‌ను కాంగ్రెసు ప్రతినిధిగా వైస్రాయ్ సమావేశానికి పంపించినందుకు యిక్కడి లీగువారు సమస్తున్నారు. ఐతే యిందువల్ల ఏచిక్కులూరావు అని ఓరియంట్ ప్రెస్ తెలియజేస్తున్నది.

కిసాన్ కాంగ్రెసు వ్యవహారాలను గురించి అఖిలభారత కిసాన్ కాంగ్రెసు అధ్యక్షులు ఆచార్య యన్. జి. రంగాశాస్త్రి పతి ఆజాద్‌తో దీర్ఘకాలం చర్చించారు.

'కన్సర్వేటివ్‌ల పతనం'?

కార్మికనాయకుల ఎన్నికల ప్రచారం

లండన్, జూన్ 24: స్థానిక ఆల్బర్టు హాలు రాత్రి కార్మిక పక్షీయులతో కిటకిటలాడిపోయింది. క్లిమెంట్ ఆట్లీ, హెర్బర్ట్ మోరిసన్, ఎన్నెస్టు బెవిన్, మిస్ విల్లెన్ విల్కిన్‌సన్ ఉపన్యాసాలు ఇచ్చారు.

విదేశ, దేశీయాంగ విషయాలలో, కార్మికపక్షంతరఫున అధికారంలోకి వచ్చేదరు. గడచిన 20 ఏళ్లలో పరిపాలన సాగించిన టోరీప్రభుత్వాలను విస్మృతిగహనాన పడవేస్తారన్నది చర్చిల్‌కంటే బాగా ఎరుగున్నవాళ్లు ఎవరూ లేరని బెవిన్ అన్నాడు.

ప్రజాస్వామికపాలనకు ప్రధానమైన మంచి విచక్షణగలవాడు నాయకుడుగా ఉండవలసినే, ఆసుదం ఆట్లీలో ఉన్నదనీ కూడా అతడన్నాడు.

కార్మికపక్షమంత్రులు పార్టీ కార్యవర్గం సూచనల ననుసరించి పనిచేస్తారనేది అబద్ధమని విల్కిన్‌సన్ అన్నది.

బ్రిటిష్ పార్టీల నామరూపభేదం

భారతదేశ విషయంలో వాటి వస్తుతత్త్వం ఒక్కటే

పండిత నెహ్రూ ఉద్ఘాటన

బొంబాయి, జూన్ 24: "శాంతికిన్నీ న్యాయమైన లోకవ్యవస్థకున్నూ పునాదులు వేసి ఉంచవలెనంటే ఎంతో కుతూహలపడుతున్న సంగతి తెలుస్తూనే ఉన్నది. కాని లోకశాంతికి దోహదమైన మూల ప్రశ్నలు శాస్త్రాన్ని సాక్షిగా సభలో తేలుచేలేదు." అని పండిత జవాహర్‌లాల్ నెహ్రూ అమెరికన్ ఎసోసియేటెడ్ ప్రెస్ విలేఖరితో ముచ్చటించారు. ప్రసంగ సారాన ఇలా చెప్పారు:

"అందుకు పెద్ద అభ్యంతరాలున్నవి. అవేవీ అతిక్రమించలేదు. ఏదో కొంత జరగకపోలేదు. అందువల్ల సహాయం కలగవచ్చును. నేటి పరిస్థితుల నైజంచూపి అగ్రరాజ్యాల స్థాయిని నుర్తించడం అవసరం. అయినా ఇతరజాతుల స్థాయిని మరచిపోకూడదు. ఇప్పటిలాగా వాటిని కించపరచనూ కూడదు. అగ్రరాజ్యాల వర్గాలు సాగుతూనే ఉన్నవి. చిన్న జాతులు ఆ పెద్ద రాజ్యాన్ని ఈ పెద్ద రాజ్యాన్నో ఆశ్రయించి కూడా గట్టుకోకతప్పదు.

వలసరాజ్యాలను అధీనరాజ్యాలను ఎత్తివేయవలెనని నిఫారసుచేసిన తీర్మానంలో స్వాతంత్ర్యం అన్న మాట వాడకూడదని అర్థాంతరపెట్టిన వైస్రాయ్ తేజోగ్రాజ్యాల ముఖ్య ఇంగితం తెలుస్తున్నది. సంఘర్షము సంక్షోభము సంభవిస్తే, వలసరాజ్యాలను, అధీనరాజ్యాలను బిగబట్టుకోవలెనన్న యీ కోరికవల్లనే సంభవించవచ్చును. వలసరాజ్యాలు, అధీనరాజ్యాలు ఇందుకు ఒప్పుకోవు."

బ్రిటిష్‌పార్టీలను గురించి మాట్లాడుతూ భారతదేశానికి సంబంధించినంతవరకు బ్రిటన్‌లోని పెద్ద రాజకీయ పక్షాలకు నామరూపభేదమేగాని వస్తుతత్త్వంలో ఏలాటి తేడాలేదు. అధికులు ఫిరాయిస్తేగాని వారితో మాకు ఎలాటి వ్యవహారమూ పొసగదని నెహ్రూ చెప్పారు.

లేబర్ పార్టీకి హంగయిన సామాన్య జనం అగ్రసరమేకాని నాయకత్వంలో ప్రతి ఫలించటంలేదు. లేబర్‌పార్టీ ఎన్నికల్లో గెలవాలనే నెహ్రూ ఆశించారు.

బర్మా శాసనపత్రాన్ని గురించి మాట్లాడుతూ నిండా అసంతుష్టి దస్తావేజన్నారు బర్మాప్రజల అభీష్టాన్ని బ్రిటిష్‌ప్రభుత్వం చెయ్యదలుచుకుంటే కార్యపద్ధతిని మార్చుకోవలసి ఉంటుందని నెహ్రూ తెలిపారు.

యిరాక్ సంక్షోభం

ఇరాక్ ప్రధాని రాజీనామా

కైరో, జూన్ 24: ఇరాక్ ప్రధాని నూరీ సయీద్ రాజీనామా చేశాడు. ఆయన స్థానంలో ఆయన మిత్రుడు సయీద్ ఖాదిమ్ ప్రధాని అయినాడు. ఇరాక్ పార్లమెంటు రద్దుకాబడినది. ఇరాక్ రాజు ఫైసల్ ఇరాక్ రాజధాని బగ్దాదు నుండి పారిపోయినట్లు తెలుస్తున్నది.

ఇరాక్ రాజు పారిపోయాడు

కైరో, జూన్ 24: ఇరాక్ రాజు ఫైసల్ ఇరాక్ రాజధాని బగ్దాదు నుండి పారిపోయినట్లు తెలుస్తున్నది.

గంటల పంచాంగం

పార్థివ సం॥ జ్యేష్ఠ బ॥ ప్రథమ
1945 సం॥ జూన్ 26మంగళవారం
మం॥ప్ర రా 8-52 పూపా రా 3-8 వర్జ్యం
ప 12-8 మొ 1-48 కు.
బు॥ ద్వితీయ జూన్ 27 బుధవారం
బు॥ ద్వి రా 9-44 ఉపా రా 3-35 వర్జ్యం
ప 11-14 మొ 12-52 కు.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ జ్యేష్ఠ బ॥ ప్రథమ
మంగళవారము

శ్రీ కృష్ణారావు పంతులు

శ్రీముట్నూరి కృష్ణారావు పంతులుగారి మరణమువల్ల ఆంధ్ర ప్రజానీకమునుండి ఒక మహావ్యక్తి అంతరించి పోయెను. సర్వసామాన్యముగా ఆయన ప్రజలకు ఒక గొప్ప పత్రికా సంపాదకుడుగా మాత్రమే తెలియును. కాని అనేకులకు ఆయన ఒక విశిష్టమైన అపరూపమైన వ్యక్తి. ఆయనబోలిన ఆంధ్రుడు ఇక కనుబడడు ఆయన ఒకశకమునకు ప్రతినిధి. ఆయనతో ఆశకము కూడ అంతరించినది.

మచిలీపట్నమునకు శ్రీ కోపల్లె హనుమంతరావుగారు, శ్రీ ముట్నూరి కృష్ణారావుగారు, శ్రీ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు త్రిమూర్తుల వంటివారు. కాని వారి ప్రతిభా ప్రజ్వలనము ఆ పాత్ర పట్టణమునకు మాత్రమే అంటిపెట్టుకొని యుండ లేదు. రాష్ట్రీయ నరహృదయములను దాటినది. ఈ మూర్తిత్రయ ప్రజ్ఞ వారు వారు చేపట్టిన కార్యకలాపమును బట్టి పరిఢవిల్లి ప్రకాశించినది. ముగ్గురు మూడు విధములైన వ్యక్తులు శక్తులు. అయినప్పటికీ త్రివేణీ సంగమమువలె ఈముగ్గురు కలిసి ప్రవర్తించిరి.

వీరిలో కృష్ణారావుగారు సరస్వతివలె అంతర్వాహినిగ ప్రవహించి ప్రకాశించిరి. అదే విధముగ జీవితములో కూడ, ఏవిషయమునను పైకుబుకక హానమవలంబించి చరించుటచేత హానముద్రాలంకారుడని పేరు పడసినాడు కాని ఈ హానము బిడియమువల్ల ఏర్పడినది కాదు బిడియము వల్లనైతే, బందరు బజారులలో అంత రివిగ నడిచెడివాడుకాడు. ఆత్మవిశ్వాసము లేకనూకాదు శక్తిహానతవల్లనూ కాదు. పాండిత్య లోపమువల్లనూ కాదు. అంతర్ముఖతవల్ల కలిగిన ఆత్మజ్ఞానమువల్లనూ, సమగ్రవీక్షణవల్ల కలిగిన జీవితపరిజ్ఞానమువల్లనూ, ఏర్పడిన హాన మతనిది. జిజ్ఞాసవల్ల జ్ఞానము, జ్ఞానమువల్ల సాధనాపేక్ష, సాధనాక్రమమున హానదీక్ష. జీవితవిషయమున సమగ్రదృష్టి కలిగియుండుటవలన ఆయన నిర్వహించిన లౌకిక వ్యవహారములకు ఇవేమియు అడ్డు రాలేదు. రవీంద్రుని సౌందర్యోపాసన, అరవిందుని అధ్యాత్మయోగము, మహాత్ముని కర్మదీక్ష—ఈ మూటిని మేళవించి జీవితమును దిద్దుకొనుటకు ప్రయత్నించుటచే ఆయన చివరకు సన్నిహితులకు కూడ దుర్గ్రాహ్యమైనారు.

ఇందువల్లనే ఇతరాంధ్రులలో విశిష్టవ్యక్తి అయినారు. ఈ విధమైన ఆధ్యాత్మిక లక్షణములు ఈ పత్రికానిర్మాత నాగేశ్వరుని యందు కూడ ప్రస్ఫుటించెడివి. ఉభయులును, సౌందర్యోపాసకులు, గీతోపాసకులు, జిజ్ఞాసువులే కాక కర్మిష్టులు; శుభ్రస్వచ్ఛధవళ నక్షత్రధారులు. ఆంధ్రవిజ్ఞాన వికాసమునకు ప్రవర్తకులు. ఆత్మాన్వేషణాపరాయణులై జ్ఞానగాంభీర్యముచే మహానప్రియులు. కాని వారి హానము మాలలను మించినది.

ఈ అంతశ్శక్తివలననే ఆంధ్రభాషలో ఆయన కొత్త వైఖరి వ్రాయకలిగినాడు. అనేక యువకులను ఆవేశపరచినాడు. గత పాతిక సంవత్సరములుగాను ప్రాచ్య విజ్ఞానవాఙ్మయదయానికి అతిదీక్షతో పాటుపడినాడు. ఇదే ఆయన జీవితపరమార్థమై, తన రచనల ద్వారా దేశమునకు, సాయంకాలము తన కార్యాలయ దర్బారులో సన్నిహితులకు నిత్యమూ బోధించెడివాడు. ఆంధ్రదేశము ఒక గొప్ప వేత్తను కోల్పోయినది. ఏకాంత ప్రియుడైనట్లే అనుచరవర్గానికి దూరమై చివరిక్షణములో మరణించి ఈశ్వరసాన్నిధ్యం చేరినాడు. వియోగదుఃఖమున నున్న ఆయనకుటుంబమునకు మా సానుభూతి తెలుపుచున్నాము.

జిన్నా సంభాషణలు

(1-వ పేజీ తరువాయి)

లీగ్ నిర్ణయం

ముస్లిలీగ్ ప్రతినిధులు సిమ్లాసమావేశానికి హాజరుకావచ్చునని నిర్ణయం ఈ నాడు వైస్రాయి జిన్నా ఇంటర్వ్యూ ఫలితంగా జరిగినట్లు తెలుస్తున్నది. కొత్త ప్రతిపాదనలను గురించి, తత్సంబంధమైన ఇతర అంశాలను గురించి వైస్రాయి, జిన్నాలు చర్చించారు. సిమ్లాసభలో చర్చింపవలసిన వివిధ అంశాల ఎజెండాను తయారుచేసి వుంచినట్లు వేవెల్ జిన్నాకు తెలియజేశాడని కూడా తెలుస్తున్నది.

తెలియని అంశాల వివరణకోసం వేసే ప్రశ్నలను, ప్రతిపాదనల సవరణ సమస్యను సమావేశంలోనే చర్చించుకోవచ్చునని కూడా వేవెల్ తెలియజేశాడట. ముస్లిమ్ లీగు సభ్యులు తప్పక సమావేశానికి హాజరవుతారనే తాను భావిస్తున్నట్లు వేవెల్ జిన్నాకు తెలిపాడట.

పంజాబు ప్రధానితో లీగు రాజీపద్ధతి

సిమ్లా, జూన్ 24: వైస్రాయి కౌన్సిలుకు ఐదుగురు సభ్యులను ముస్లింలీగ్ తరపున నామినేట్ చేసే విషయమై పంజాబు ప్రధానికి లీగుకూ మధ్య రాజీకుదర్చాలని ప్రయత్నం జరుగుతున్నది. భారతదేశంలోని ముస్లిములందరి లీగుపై ప్రాతినిధ్యం వహించడానికి అధికారం ఒక లీగుకు మాత్రమే వున్నదని అంచేత ఐదుగురు సభ్యులను ముస్లింలీగ్ నామినేట్ చేయాలనీ లీగుకోరిక. పంజాబ్ ముస్లిములకు వైస్రాయి కార్యవర్గాలలో ప్రత్యేక స్థానం పుండాలని, పంజాబు రాష్ట్రం సాగించిన అవాంఛనీయమైన యుద్ధకృషిని దృష్టిలో వుంచుకొనైనా ఆ రాష్ట్రం ముస్లింలకు ప్రాతినిధ్యం వుండాలని ప్రధాని మాలిక్ ఖిజర్ హయ్యాత్ టివానాగారు వైస్రాయికి తెలియజేసినట్లు తెలుస్తున్నది.

మాలిక్ ఖిజర్ టివానాగారు ఈ పదకులలో దేనికో ఒకదానికి బప్పుకోవచ్చునని తెలుస్తున్నది: (1) లీగు ఎవరిని నామినేట్ చేస్తే వారిని లీగు ఆమోదించడం. (2) లీగు, పంజాబు ప్రధానిచేత ఒక పంజాబీ ముస్లిమును ఎన్నుకోవడం. (3) పైరెండు పద్ధతులకూ లీగు బప్పుకోకపోతే, లీగు పంజాబు ముస్లిమును వ్యక్తినే నామినేటు చేయకుండా పూరుకోవాలి. ఉభయపక్షములకూ అంగీకారయోగ్యమైన పంజాబీ ముస్లిమును ఎన్నుకోవచ్చునని భావించవచ్చునున్నది.

నిక్కుల సంతృప్తి

మాస్టరు తారాసింగ్ ప్రసంగం

సిమ్లా, జూన్ 24: అకాలీ నిక్కు నాయకుడు మాస్టరు తారాసింగు సాయంత్రము అయిదు గంటలప్పుడు రాజప్రతినిధి ఆంతరంగికకార్యదర్శితో మాట్లాడినాడు.

ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ నిక్కులు వేవెల్ ప్రతిపాదనలను అంగీకరించ దలచినట్లున్నా ఎగ్జిక్యూటివ్ కవున్సిల్ వారికి ఒక్క ప్రతినిధిని ఇచ్చిన ఏర్పాటుకు తృప్తి అయినట్లున్నా చెప్పినాడు. కాంగ్రెసు నాయకులను కలసికొని వారితో వివిధ విషయాలూ చర్చించి ఒక సమాధాన కుదుర్చుతో దలచుకొన్నట్లున్నూ చెప్పినారు.

"వేవెలుప్రతిపాదనలు పనికిమాలినవి"

హిందూమహాసభ కార్యవర్గ సమావేశం

అఖిలభారత హిందూమహాసభ వర్కింగు కమిటీ సమావేశం నేడు పూనాలో డా॥ శ్యాంప్రసాద్ ముఖర్జీగారి అధ్యక్షతను జరిగింది.

వేవెలుప్రణాళికను ఖండించుచు తీర్మానము చేయబడెను.

భారతజాతియొక్క అయికమత్యమును భగ్నముచేయుటకును, దేశస్వాతంత్ర్య లక్ష్యమును మరుగుపరచుటకును ఇండియాలో బ్రిటిషు పరిపాలనను స్థిరస్థాయిగా నొనర్చుటకును, దేశంలో నూటికి 75 వంతుగానున్న హిందువులు అల్పసంఖ్యాకులవలె పరిగణింపబడునట్లుగా చేయుటకును హిందూసంఘములలోని వారిని సవర్ణులనియు, షెడ్యూల్డు తరగతి వారనియు విభాగంచేయుటకును వేవెలుపథకం ఉద్దేశింపబడింది." అని సభలో తీర్మానింపబడెను.

క్రిప్సు సూచనలకంటె వేవెలు సూచనలు ఒక అడుగు వెనుకకు వేసినవి. పూర్వం సాంఘిక ప్రాతినిధ్య పరిష్కారమొకటి అమలుపరచబడెను. దానినే మరింత విస్తరించినట్లయింది ఇప్పుడు.

వైస్రాయి కొత్తగా ఏర్పరచే కార్యవర్గము సమష్టిబాధ్యతకలది కాదు. కార్యవర్గ నిర్ణయములను త్రోసివేసే అధికారం వైస్రాయికి ఉంటుంది- వీరందరికీ పైన ఇండియా కార్యదర్శికి అధికారం ఉంది. ఇటువంటిది జాతీయ ప్రభుత్వం కాదు. బాధ్యతాయుత ప్రభుత్వమూ కాదు.

స్థిరమైన భారతదేశ రాజ్యాంగ విధానమును నిర్ణయించుటకు యీ తాత్కాలిక ప్రభుత్వవిధానము కొన్ని ప్రమాదకరమైన పద్ధతులను ముందుగానే అమలుపరచి చెడు దారిలోనికి త్రిప్పుచున్నది. మత సంఘ విభేదములకు ప్రాధాన్యమిచ్చుచున్నది. హిందూ ప్రతినిధుల ఆధిక్యత గల కార్యవర్గం పరిపాలనాధికారం నిర్వహిస్తేఅదికాపనభళపడబాధ్యతగలిగి వ్యవహరించునట్టిదిగా మహమ్మదీయులు పరిగణించరని అమెరికారు అన్నారు. బ్రిటిషు గవర్నమెంటు హిందువులకు ప్రతికూలంగా మొదటినుంచీ వ్యవహరిస్తోంది.

మహమ్మదీయులు తృప్తిపడచడానికి కాంగ్రెసు ప్రయత్నించి బ్రిటిషువారు సూచించిన పద్ధతులకు దేవరతుగా లొంగిపోతోంది.

కాంగ్రెసు మహాసభ హిందువుల తరపున ప్రత్యేకంగా వ్యవహరించే సంస్థకాదు. హిందువుల తరపున మాట్లాడగల్గిన రాజకీయపక్షం హిందూమహాసభ ఒక్కటే.

వేవెలు ప్రణాళికను అమలుపరచుటకు ముందుగా ప్రజాభిప్రాయమును తెలిసికోవలెను. అది అమలులోనికి వచ్చినప్పటికీ హిందూమహాసభవారు దానిని సర్వవిధముల ప్రతిఘటిస్తారు.

హిందూమహాసభా శాఖాసంఘములన్నియు అవసరమైతే యీ వేవెలు పథకమును ప్రతిఘటించుటకు సిద్ధంగాఉండవలెనని యీసభవారు కోరుతున్నారు.

జూలై 8 వ తేదీ హర్తాళము

జూలై 1 తేదీ మొదలు జూలై 8 తేదీ వరకు వారంరోజులు యావద్భారత హిందూ మహాసభ శాఖాసంఘము లన్నియు వేవెలు పథకమును అధిక్షేపించుటకు అధిక్షేపణదినంగా గ్రహించవలెను. జూలై 8 తేదిని దేశమంతటను హర్తాళము జరిపి అధిక్షేపణ తీర్మానాలు చేయవలెను. ధూళాభాయి దేశాయి-లియాఖాతాలీ ఖాన్ల ఒప్పందమును గాంధీజీ తిరస్కరించి యుంచకపోయినట్లయితే, హిందువుల కింతటి అగ్రమం వేదాలు సంభవించేవారా జరిగియుండేది కాదు. ముస్లింలీగుతో రాయబారాలు జరుపుటవల్ల కాంగ్రెస్ మహాసభ సకల భారతజాతులకి వర్తించెడి మహాసభగా వ్యవహరించి నట్లేదు. కాంగ్రెసుకు జాతీయసంస్థ హోదా పోయింది. హిందూముహాసభను ఆహ్వానించనందువలన వైస్రాయి కార్యవర్గంలో ఆంధ్రోత్పత్తి

హిందూమహాసభ తరపు ప్రతినిధులను ఆహ్వానించనందుకు ప్రస్తుత వైస్రాయి కార్యవర్గములోని సభ్యులు ఒకరిద్దరు అసంతృప్తి చెందిరనియు అందుచేత వారు రేపు పదవులకు రాజీనామా యివ్వవచ్చుననియు సిమ్లాలో ఒక వదంతిగా ఉంది.

కాని వారు రాజీనామా యివ్వడం సాధ్యమైన విషయంకాదు.

మితవాద సభానిర్ణయం

పూనా, జూన్ 24: అఖిలభారత మితవాద మహాసభ కార్యవర్గము నేటిసాయంకాలము పూనాలో టి. ఆర్. జయకర్ అధ్యక్షతన సమావేశమై వేవెలుప్రతిపాదనలను అంగీకరించవలెనని తీర్మానించెను.

వేవెలు ప్రతిపాదనలయందు కొన్ని లోపము లున్నప్పటికీ, వివిధపక్షములవారి ఉభయులును, సౌందర్యోపాసకులు, గీతోపాసకులు, జిజ్ఞాసువులే కాక కర్మిష్టులు; శుభ్రస్వచ్ఛధవళ నక్షత్రధారులు. ఆంధ్రవిజ్ఞాన వికాసమునకు ప్రవర్తకులు. ఆత్మాన్వేషణాపరాయణులై జ్ఞానగాంభీర్యముచే మహానప్రియులు. కాని వారి హానము మాలలను మించినది.

ఈ అంతశ్శక్తివలననే ఆంధ్రభాషలో ఆయన కొత్త వైఖరి వ్రాయకలిగినాడు. అనేక యువకులను ఆవేశపరచినాడు. గత పాతిక సంవత్సరములుగాను ప్రాచ్య విజ్ఞానవాఙ్మయదయానికి అతిదీక్షతో పాటుపడినాడు. ఇదే ఆయన జీవితపరమార్థమై, తన రచనల ద్వారా దేశమునకు, సాయంకాలము తన కార్యాలయ దర్బారులో సన్నిహితులకు నిత్యమూ బోధించెడివాడు. ఆంధ్రదేశము ఒక గొప్ప వేత్తను కోల్పోయినది. ఏకాంతప్రియుడైనట్లే అనుచరవర్గానికి దూరమై చివరిక్షణములో మరణించి ఈశ్వరసాన్నిధ్యం చేరినాడు. వియోగదుఃఖమున నున్న ఆయనకుటుంబమునకు మా సానుభూతి తెలుపుచున్నాము.

జిన్నా సంభాషణలు

(1-వ పేజీ తరువాయి)

లీగ్ నిర్ణయం

ముస్లిలీగ్ ప్రతినిధులు సిమ్లాసమావేశానికి హాజరుకావచ్చునని నిర్ణయం ఈ నాడు వైస్రాయి జిన్నా ఇంటర్వ్యూ ఫలితంగా జరిగినట్లు తెలుస్తున్నది. కొత్త ప్రతిపాదనలను గురించి, తత్సంబంధమైన ఇతర అంశాలను గురించి వైస్రాయి, జిన్నాలు చర్చించారు. సిమ్లాసభలో చర్చింపవలసిన వివిధ అంశాల ఎజెండాను తయారుచేసి వుంచినట్లు వేవెల్ జిన్నాకు తెలియజేశాడని కూడా తెలుస్తున్నది.

తెలియని అంశాల వివరణకోసం వేసే ప్రశ్నలను, ప్రతిపాదనల సవరణ సమస్యను సమావేశంలోనే చర్చించుకోవచ్చునని కూడా వేవెల్ తెలియజేశాడట. ముస్లిమ్ లీగు సభ్యులు తప్పక సమావేశానికి హాజరవుతారనే తాను భావిస్తున్నట్లు వేవెల్ జిన్నాకు తెలిపాడట.

పంజాబు ప్రధానితో లీగు రాజీపద్ధతి

సిమ్లా, జూన్ 24: వైస్రాయి కౌన్సిలుకు ఐదుగురు సభ్యులను ముస్లింలీగ్ తరపున నామినేట్ చేసే విషయమై పంజాబు ప్రధానికి లీగుకూ మధ్య రాజీకుదర్చాలని ప్రయత్నం జరుగుతున్నది. భారతదేశంలోని ముస్లిములందరి తరపున ప్రాతినిధ్యం వహించడానికి అధికారం ఒక లీగుకు మాత్రమే వున్నదనీ అంచేత ఐదుగురు సభ్యులను ముస్లింలీగ్ నామినేట్ చేయాలనీ లీగుకోరిక. పంజాబ్ ముస్లిములకు వైస్రాయి కార్యవర్గాలలో ప్రత్యేక స్థానం పుండాలని, పంజాబు రాష్ట్రం సాగించిన అవాంఛనీయమైన యుద్ధకృషిని దృష్టిలో వుంచుకొనైనా ఆ రాష్ట్రం ముస్లింలకు ప్రాతినిధ్యం వుండాలని ప్రధాని మాలిక్ ఖిజర్ హయ్యాత్ టివానాగారు వైస్రాయికి తెలియజేసినట్లు తెలుస్తున్నది.

మాలిక్ ఖిజర్ టివానాగారు ఈ పదకులలో దేనికో ఒకదానికి బప్పుకోవచ్చునని తెలుస్తున్నది: (1) లీగు ఎవరిని నామినేట్ చేస్తే వారిని లీగు ఆమోదించడం. (2) లీగు, పంజాబు ప్రధానిచేత ఒక పంజాబీ ముస్లిమును ఎన్నుకోవడం. (3) పైరెండు పద్ధతులకూ లీగు బప్పుకోకపోతే, లీగు పంజాబు ముస్లిము వ్యక్తినే నామినేటు చేయకుండా పూరుకోవాలి. ఉభయపక్షములకూ అంగీకారయోగ్యమైన పంజాబీ ముస్లిమును ఎన్నుకోవచ్చునని భావించవచ్చునున్నది.

నిక్కుల సంతృప్తి

మాస్టరు తారాసింగ్ ప్రసంగం

సిమ్లా, జూన్ 24: అకాలీ నిక్కు నాయకుడు మాస్టరు తారాసింగు సాయంత్రము అయిదు గంటలప్పుడు రాజప్రతినిధి ఆంతరంగికకార్యదర్శితో మాట్లాడినాడు.

ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ నిక్కులు వేవెల్ ప్రతిపాదనలను అంగీకరించ దలచినట్లున్నా ఎగ్జిక్యూటివ్ కవున్సిల్ వారికి ఒక్క ప్రతినిధిని ఇచ్చిన ఏర్పాటుకు తృప్తి అయినట్లున్నా చెప్పినాడు. కాంగ్రెసు నాయకులను కలసికొని వారితో వివిధ విషయాలూ చర్చించి ఒక సమాధాన కుదుర్చుతో దలచుకొన్నట్లున్నూ చెప్పినారు.

"వేవెలుప్రతిపాదనలు పనికిమాలినవి"

హిందూమహాసభ కార్యవర్గ సమావేశం

అఖిలభారత హిందూమహాసభ వర్కింగు కమిటీ సమావేశం నేడు పూనాలో డా॥ శ్యాంప్రసాద్ ముఖర్జీగారి అధ్యక్షతను జరిగింది.

వేవెలుప్రణాళికను ఖండించుచు తీర్మానము చేయబడెను.

భారతజాతియొక్క అయికమత్యమును భగ్నముచేయుటకును, దేశస్వాతంత్ర్య లక్ష్యమును మరుగుపరచుటకును ఇండియాలో బ్రిటిషు పరిపాలనను స్థిరస్థాయిగా నొనర్చుటకును, దేశంలో నూటికి 75 వంతుగానున్న హిందువులు అల్పసంఖ్యాకులవలె పరిగణింపబడునట్లుగా చేయుటకును హిందూసంఘములలోని వారిని సవర్ణులనియు, షెడ్యూల్డు తరగతి వారనియు విభాగంచేయుటకును వేవెలుపథకం ఉద్దేశింపబడింది." అని సభలో తీర్మానింపబడెను.

క్రిప్సు సూచనలకంటె వేవెలు సూచనలు ఒక అడుగు వెనుకకు వేసినవి. పూర్వం సాంఘిక ప్రాతినిధ్య పరిష్కారమొకటి అమలుపరచబడెను. దానినే మరింత విస్తరించినట్లయింది ఇప్పుడు.

వైస్రాయి కొత్తగా ఏర్పరచే కార్యవర్గము సమష్టిబాధ్యతకలది కాదు. కార్యవర్గ నిర్ణయములను త్రోసివేసే అధికారం వైస్రాయికి ఉంటుంది- వీరందరికీ పైన ఇండియా కార్యదర్శికి అధికారం ఉంది. ఇటువంటిది జాతీయ ప్రభుత్వం కాదు. బాధ్యతాయుత ప్రభుత్వమూ కాదు.

స్థిరమైన భారతదేశ రాజ్యాంగ విధానమును నిర్ణయించుటకు యీ తాత్కాలిక ప్రభుత్వవిధానము కొన్ని ప్రమాదకరమైన పద్ధతులను ముందుగానే అమలుపరచి చెడు దారిలోనికి త్రిప్పుచున్నది. మత సంఘ విభేదములకు ప్రాధాన్యమిచ్చుచున్నది. హిందూ ప్రతినిధుల ఆధిక్యత గల కార్యవర్గం పరిపాలనాధికారం నిర్వహిస్తేఅదికాపనభళపడబాధ్యతగలిగి వ్యవహరించునట్టిదిగా మహమ్మదీయులు పరిగణించరని అమెరికారు అన్నారు. బ్రిటిషు గవర్నమెంటు హిందువులకు ప్రతికూలంగా మొదటినుంచీ వ్యవహరిస్తోంది.

మహమ్మదీయులు తృప్తిపడచడానికి కాంగ్రెసు ప్రయత్నించి బ్రిటిషువారు సూచించిన పద్ధతులకు దేవరతుగా లొంగిపోతోంది.

కాంగ్రెసు మహాసభ హిందువుల తరపున ప్రత్యేకంగా వ్యవహరించే సంస్థకాదు. హిందువుల తరపున మాట్లాడగల్గిన రాజకీయపక్షం హిందూమహాసభ ఒక్కటే.

వేవెలు ప్రణాళికను అమలుపరచుటకు ముందుగా ప్రజాభిప్రాయమును తెలిసికోవలెను. అది అమలులోనికి వచ్చినప్పటికీ హిందూమహాసభవారు దానిని సర్వవిధముల ప్రతిఘటిస్తారు.

హిందూమహాసభా శాఖాసంఘములన్నియు అవసరమైతే యీ వేవెలు పథకమును ప్రతిఘటించుటకు సిద్ధంగాఉండవలెనని యీసభవారు కోరుతున్నారు.

జూలై 8 వ తేదీ హర్తాళము

జూలై 1 తేదీ మొదలు జూలై 8 తేదీ వరకు వారంరోజులు యావద్భారత హిందూ మహాసభ శాఖాసంఘము లన్నియు వేవెలు పథకమును అధిక్షేపించుటకు అధిక్షేపణదినంగా గ్రహించవలెను. జూలై 8 తేదిని దేశమంతటను హర్తాళము జరిపి అధిక్షేపణ తీర్మానాలు చేయవలెను. ధూళాభాయి దేశాయి-లియాఖాతాలీ ఖాన్ల ఒప్పందమును గాంధీజీ తిరస్కరించి యుంచకపోయినట్లయితే, హిందువుల కింతటి అగ్రమం వేదాలు సంభవించేవారా జరిగియుండేది కాదు. ముస్లింలీగుతో రాయబారాలు జరుపుటవల్ల కాంగ్రెస్ మహాసభ సకల భారతజాతులకి వర్తించెడి మహాసభగా వ్యవహరించి నట్లేదు. కాంగ్రెసుకు జాతీయసంస్థ హోదా పోయింది. హిందూముహాసభను ఆహ్వానించనందువలన వైస్రాయి కార్యవర్గంలో ఆంధ్రోత్పత్తి

హిందూమహాసభ తరపు ప్రతినిధులను ఆహ్వానించనందుకు ప్రస్తుత వైస్రాయి కార్యవర్గములోని సభ్యులు ఒకరిద్దరు అసంతృప్తి చెందిరనియు అందుచేత వారు రేపు పదవులకు రాజీనామా యివ్వవచ్చుననియు సిమ్లాలో ఒక వదంతిగా ఉంది.

కాని వారు రాజీనామా యివ్వడం సాధ్యమైన విషయంకాదు.

మితవాద సభానిర్ణయం

పూనా, జూన్ 24: అఖిలభారత మితవాద మహాసభ కార్యవర్గము నేటిసాయంకాలము పూనాలో టి. ఆర్. జయకర్ అధ్యక్షతన సమావేశమై వేవెలుప్రతిపాదనలను అంగీకరించవలెనని తీర్మానించెను.

వేవెలు ప్రతిపాదనలయందు కొన్ని లోపము లున్నప్పటికీ, వివిధపక్షములవారి

కాంగ్రెసు ముస్లిం కొయలిషన్

ఇతరవర్గాలున్నూ ఉండాలి

ఆచార్య కృపలాని ఉపన్యాసం

లక్నో, జూన్ 24: ఆచార్య జె. బి. కృపలాని యీ రోజున ఢిల్లీనుంచి ఇక్కడికి వచ్చినాడు. ఆయన సతీమణి సుచేతా దేవి లక్నో సెంట్రల్ జయిల్‌లో ఇక్యూరిటీ ఖైదీగా ఉంది. ఆ మెను చూచి మాట్లాడినారు. ఆచార్యకృపలాని రేపు యిక్కడనుంచి బయలుదేరి అలహాబాద్ వెళుతాడు.

పత్రికా విలేకరుల సమావేశములో యీనాడు సాయంత్రము ఆచార్యకృపలాని ప్రసంగిస్తూ యీ విధముగా చెప్పినాడు.

హిందూ ముస్లిములకు సరిసమాన ప్రాతినిధ్యముతో కేంద్రములో "కొయలిషన్" పద్ధతి ఏర్పరచ దలచుకొన్నప్పుడు కాంగ్రెసు ముస్లిములేగు వారినే కాకుండా యితర పార్టీలవారిని కూడా రాజప్రతినిధి సమావేశానికి పిలిచి ఉండవలసింది. సవర్ణ హిందువుల తరపున కాంగ్రెసు అనడము సరికాదు. అందరి తరపునా పనిచేస్తున్న జాతీయసంఘము కాంగ్రెసు ఒక్కటే. ఒక వర్గానికి సంబంధించిన వారు నిక్కుపక్షమరది సభ్యులు ఉన్నంతమాత్రాన కాంగ్రెసు జాతీయసంస్థ కాకపోజేయదు. ఆసంస్థ లక్ష్యము జాతీయ స్వాతంత్ర్యము అయినందువల్లనూ ఆ సంస్థలో ఎవరయినా సభ్యులు కావడానికి అవకాశము ఉన్నందువల్లనూ కాంగ్రెసుకున్నూ ముస్లింలీగుకున్నూ సరిసమాన ప్రాతినిధ్యము అన్నట్లయితే బాగుండి ఉండేది. ఇదే అభిప్రాయాన్ని గాంధీజీ వెల్లడించినాడు. ఇట్లా అయ్యేట్లయితే ఇతరవర్గాలవారికి ప్రాతినిధ్యము లేకుండా ఉండడానికి వీలులేదు. వివిధ వర్గాల ఐకమత్యానికి పాటుపడ్డది ఒక్క కాంగ్రెసుసంస్థే. కేవలము దేశాభిమానమువల్ల అవని కాంగ్రెసు చేసింది. హిందువులకు-ముసల్మానులకు-ఇంకా యితర వర్గాలవారికి న్నీ రాజకీయార్థిక విషయాలలో ఏ భేదమూ లేదని నమ్మింది. అన్నివర్గాలవారికిన్నీ న్యాయమూ శుభమూ జరగవలెనని కాంగ్రెసు కాంక్షిస్తున్నది. అన్నివర్గాల ఐక్యతికోసమూ పాటుపడి కాంగ్రెసు తన సరాచరణాన్ని రుజువుచేసుకొన్నది.

కాంగ్రెస్ — ముస్లింలీగు కొయలిషన్ గవర్నమెంటున్నూ అంగీకరించేట్లయితే ఏదో ఒక సమయములో ఉభయులున్నూ కలసి పనిచేయడానికి అనుగుణమయిన కార్యక్రమాన్ని ఎర్పాటు చేసుకొనవలసివస్తుంది. ఏమంటే సన్నిహిత భవిష్యత్తులో కానీ దూర భవిష్యత్తులో కానీ వారి లక్ష్యములు ఎకము అవుతవి.

ఈనాడు అధికారములో ఉన్న ప్రభుత్వాన్ని ముస్లింలీగువారు ముస్లిములకు యిచ్చే అయిదు స్థానాలూ ముస్లింలీగు వారికే ఇవ్వమని కోరవచ్చును.

ఇక జాతీయార్థిక పథకాన్ని పరించి ఆచార్య కృపలానీ ఈ విధముగా చెప్పినాడు:

దేశములో ఉన్న సమస్తాధికావకాశాలు స్వాధీనములో పెట్టుకొన్న జాతీయ ప్రభుత్వమే జాతీయార్థికపథకాన్ని వేయగలదు. ఇప్పుడు రేయారు అయిన పథకాలన్నీ ఆయా పథకాలను వేసినవారి అభిప్రాయాలే కాని అవి జాతీయులని అనడానికి వీలులేదు. ఆచరణలో ఆ పథకముల ప్రకారము పని ఎట్లా జరుగుతుందో ఊహించడము చాలా కష్టము. జాతీయప్రభుత్వము లేకుండా జాతీయార్థిక పథకము అసేదిలేదు. ప్రజాప్రతినిధులు పరిపాలనము లేనంతవరకున్నూ జాతీయార్థిక పథకమేలేదు.

ఈ పత్రికా విలేకరుల సమావేశము అయిన తరువాత ఆచార్య కృపలాని కాంగ్రెసు సభ్యులతో వివిధ విషయాలూ చర్చించినాడు.

అంబేద్కర్-శివరాజ్ సమావేశము

సిమ్లా, జూన్ 24: డాక్టరు అంబేద్కరు ఈ రోజు ఉదయము సిమ్లావచ్చినాడు. మధ్యాహ్నం తరగుల తరపున రాజప్రతినిధి సమావేశానికి హాజరు అయ్యే రావుబహదూరు యస్. శివరాజ్‌తో చాలాసేపు అంబేద్కర్ సంభాషించినాడు. ఆ సంభాషణలో రేపు జరగబోయే సమావేశములో శివరాజ్ అవలంబించవలసిన వైఖరినిగురించి చర్చించి నిశ్చయించినట్లు తెలుస్తూఉంది.

సహకార సాహచర్యమున కిది సాధనభూతముగా నుండుటకల్లను రాజకీయప్రతిష్టంభనము తొలగించవలసు నెనుకను యీ వేవెలుపథకము అంగీకార యోగ్యమైనదే,- ఈ పథకము నిష్కము స్వీకరింపబడున్నంత మాత్రమున దీనిలోనుండి రాజకీయ ప్రజాబాహుళ్యమునకు ఎట్టి ప్రయోజనమును ఘటనము చేయజాలదు. ఇదివరకు ఎన్నో విధానములో ఒక స్థిరమైన ఏర్పాటుగా మాత్రము యీ మితవాదసభ్యులు స్వీకరింపజాలరు.

గాంధిజీతో చర్చలు

1 వ పేజీ తరువాయి

కాంగ్రెసువారికన్నీ, అవసరము అయిన అన్ని పార్టీలవారికన్నీ, రాజప్రతినిధికి సయితము సలహా యిస్తానన్నీ చెప్పినట్లు తెలుస్తున్నది.

రాజప్రతినిధి మహాత్మగాంధీ అవలంబించిన పద్ధతిని అంగీకరిస్తూ సమావేశము సఫలమయ్యేవరకున్నూ సిమ్లాలోనే ఉండవలసిందని కోరుతూ లిఖితపూర్వకముగా తెలియజేసినాడు.

విపరాలు

వైస్రాయిభవనం నుంచి మహాత్ముడు తన "మనోర్విల్లా" బసకు సాయంత్రం ఆరుగంటలకు చేరుకున్నాడు. రాజప్రతినిధితో గాంధిజీ సరిగా రెండు గంటలసేపు సంభాషించాడు. తనబసకూ, వైస్రాయిభవనానికీ చాలామంది మనుషులచేత, దారిఅంతా బందోబస్తుగా పున్నందుచేత, గాంధిజీ రిక్షాలోనే వెళ్లాడు. ఈ రిక్షాను ప్రభుత్వయీనాథారములు ధరించిన ఫ్రాసీలు లాగారు.

"మనోర్విల్లా" చేరగానే గాంధిజీని, రాష్ట్రపతి మౌలానా అబుల్‌కలాం ఆజాద్, సి. రాజగోపాలాచారి, రాజ బహదూర్ శివలాల్ మోతీలాల్ గార్లు (స్టేట్‌కౌన్సిలులో కాంగ్రెస్ పార్టీ నాయకులు) వచ్చి కలుసుకున్నారు.

గాంధిజీ ముఖకవళికలలో సంతోషమే కనిపించింది. కొందరుమంది జర్నలిస్టులు ఆయన కంటపడగానే "ఇక్కడకూడా నా వెంటబడుతున్నారు?" అన్నాడు.

లార్డు వేవెల్‌తో రెండుగంటలసేపు సమాలోచన అయినతర్వాత మహాత్ముడు అరగంటసేపు వేవెల్ సతితోకూడా మాట్లాడాడు. ఇక కొన్ని నిమిషాలకు గంట లవుతుందనగా వైస్రాయిని దర్శించడానికి జిన్నాగారు లోపలికి వెళ్లారు. సిసిల్ హోటలునుంచి వైస్రాయి భవనం వరకూ చాలామంది ప్రజలు నినాదాలు చేసుకుంటూ జిన్నాతోపాటు వెళ్లారు. వైస్రాయి భవనంవద్ద మహాత్ముని దర్శనం కోసం వేచివున్న ప్రజలు, జిన్నా వెంట వెళ్లిన ప్రజలు ఏకమైనారు.

తర్వాత కొంచం సేపటికే వైస్రాయి ప్రైవేటు కార్యదర్శి సర్ ఇవాన్ జెంకిన్సను చూడడానికి మాస్టర్ తారాసింగ్, సర్దార్ మంగళసింగ్ ఉభయులూ అదే ద్వారాన లోపలికి వెళ్లారు.

వైస్రాయి దంపతులతో సంభాషణలు ముగించుకొని, ఏటవాలుగా వున్నదారిన దిగి గాంధిజీ ద్వారందగ్గర వస్తుండగా, అక్కడనుండి ఆయనదర్శనంకోసం తండోపతండాలుగా ప్రజలుచేరివున్నారు. మహాత్

EDUCATIONAL

గవర్నమెంటు స్కూల్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్, సిల్వాక్, మద్రాసు

ఈ స్కూలులోని ఎల్. ఎ. ఎం. తదితర కోర్సులలో ప్రవేశములకు 1-7-1945 నేడితరకు దరఖాస్తులు తీసికొనబడును. వివరములకు ప్రిన్సిపాలుగారిని, స్టాంపులు గలిగిన స్వంత అడ్రెసు కవర్లు పంపుచూ వ్రాసికొనుడు.

ఎం. పరాంకుశమ్,
ప్రిన్సిపాల్.

నోటీసు

మద్రాస్ కో-ఆపరేటివు సెంట్రల్ ల్యాండ్ మార్టుగేజి బ్యాంక్ లి॥ బొంబాయిలోని, కమర్షియల్

యిస్సూరెన్సు కంపెనీ లిమిటెడ్ వారిపేర జారీచేసిన యీబ్యాంకు తాలూకు నెం. C/XXXI 027 గల డిబెంచరుబాండ్ పోయిన దని సమాచారము తెలిసినందున, యింకుమూలమున తెలియపరచుట జేయనగా, యీనోటీసు ప్రచురణ తేది మొదలు 15 రోజులలోగా యీబ్యాంకుకు యేవయినా ఆక్షేపణలు రానియెడల, దూప్లికేట్ డిబెంచరు జారీ చేయబడును.

లజ్, మైలాపూరు
పద్రాసు
19-6-1945
ఎం. దత్తాత్రేయులు,
ఆప్షను రిజిస్ట్రారు.

నోటిఫికేషన్

సర్ సి. రామలింగారెడ్డి మునిసిపల్ కాలేజి, ఏలూరు.

మొదటియేడు ప్రవేశము నకు

పార్టు 2, పార్టు 3 క్రింద దిగువ తెలిపిన సబ్జెక్టులు, కాంబినేషనలు సేర్పబడును.
పార్టు II. తెలుగు, సంస్కృతము, ఫ్రెంచి.
పార్టు III. 1 మాథమాటిక్సు, ఫిజిక్సు, కెమిస్ట్రీ
2 ఇండియన్ హిస్టరీ, బ్రిటిషు హిస్టరీ, ఎకనామిక్సు, బ్యాంకింగు.

కాలేజి 4-7-1945 నేది తెరవబడును. ప్రవేశములు 28-6-45 నుండి తీసికొనబడును.

ఏలూరు.
20-6-45
డి. ఎస్. సుబ్రహ్మణ్యం,
ప్రిన్సిపాల్.

ఉచితము

1945-46 సం॥ గోడ క్యాలెండరు.

1945 సం॥ యిండియన్ పెన్ మాడెల్, స్టాండర్డు న్యూ గోల్డు ఆభరణముల సచిత్రమైన క్యాటలాగు ఉచితముగా యివ్వబడును. 4 ఫ్యాన్సీ గాజులు, 2 జాంజీ ఫ్యాషన్ వుంగరములు, ఒకజత దెవుళపోసులు, ఒక లాకెటు కలిగిన "శాంపిల్" సెట్టు, యీ కన్సెషన్ రద్దు చేయకముందే వ్రాసికొనువారికి పంపబడును. 8 (2-67)

KARKHANA NAYA SONA,
(A.M.) Anarkali Lahore.

కావలెను

బిడ్డలకు, జబ్బుపడినవారికి పనికివచ్చు పేరొందిన మా యిండియన్ బ్రాండ్ "సానా-ఫుడ్" అమ్ముటకు యేజంట్లు, స్టాకిస్టులు కావలెను.

J. SMITH & CO.,
Ayurvedic Chemists,
Dacca (Bengal)

60% DIVIDEND

The last dividend declared by the TRADERS' INVESTMENT TRUST was on the basis of 60% per annum. No other business can offer such remarkable result. Join this most paying proposition. Particulars from Managing Agents:
SARUPCHAND & CO., LTD.:
Post Box No. 875,
BOMBAY.

రాజవైద్య బి. యన్. రావుగారి
(గంజాం ఆయుర్వేద ఫార్మసీ, బరంపురం)
"నిరాశగల కుష్ఠువ్యాధి నశించినది"

నేను ఏడు సం॥రములు మహాకుష్ఠువ్యాధి వలన మిక్కిలి బాధ పొందినాను. గప్పు పుళ్ళు, పెద్దపుళ్లు, పైన్యలచిహ్నములు పొందినవానిని నేను ప్రకాశనము లేకపోయినది. విరక్తి కలిగినది. ఆసమయ ప్రమరనమని పేర్యాము, ఆర్కు, మార్టుము, పైలము, పైలము ఉపయోగించినాను. నిరాశతో కొనియున్న నుండి కుష్ఠవ్యాధి పొందిపోయినది. ప్రమరనాది పృథక్కరంటేనీ వంటిదని గప్పు విశ్వాసము కలిగినది.

(సం) పుల్లారీమోహన్,
పొట్టుపేట, కలకత్తా.
(3)



రాజీనామాయిచ్చిన కాంగ్రెస్‌పార్టీ సభ్యులు

వారికి తావుండదని కాళేశ్వరరావుగారి ప్రకటన

దెవవా., జూన్ 22: ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ ఎసెంబ్లీ కార్యవర్గసభ్యులు, మద్రాసు లెజిస్లేటివ్ ఎసెంబ్లీ సభ్యులు, హాజీ సీఫ్ పార్లమెంటరీ సెక్రటరీ అయ్యదేవర కాళేశ్వరరావుగారిని ఆంధ్రపత్రిక ప్రతినిధి సందర్శించి జూలై 2 న జరగబోయే లెజిస్లేచరు కాంగ్రెసువార్టి మీటింగును గురించి ప్రశ్నింపగా మీటింగు బహుశః జరుగుతుందన్నారు. జూన్ 25 న లార్డు వేవెల్‌కు, కాంగ్రెసువారికి రాజీకుదరితే రాష్ట్రాలలో కూడా వెంటనే మంత్రివర్గాలు ఏర్పడుట నిస్సందేహమన్నారు.

అడిగిన ప్రశ్నలకు యీ విధంగా జవాబుచెప్పారు.

ప్రశ్న: జూలై 2 న మీ లీడరుగా ఎటువంటివారిని ఎన్నుకుంటారు? ఆంధ్రులకేమైన అవకాశము గలదా?

జవాబు: మేము ఆంధ్ర తమిళీకరణకు మళ్ళీ మళ్ళీ దృష్టితో లీడరును ఎన్నకొనుచున్నాము. కాంగ్రెసువారులలో సమర్థులైన వాణ్ణి ఎన్నుకుంటాము.

ప్రశ్న: కాంగ్రెసులోనుంచిన్ని లెజిస్లేచరులోనుంచిన్ని రాజీనామా యిచ్చిన వారిలోనుంచి మీరు లీడరుగా ఎన్నకొనే విషయమై ఆలోచించే అవకాశముకలదా?

జవాబు: లేదుగా అవకాశము లేదు. ఆలాంటి వారిని లీడరుగా ఎన్నకుంటే కాంగ్రెసుకు అవమానకరము. ఆలాంటి వారికి ఈ రాబోయే కాంగ్రెస్ లెజిస్లేచరుపార్టీ ఉద్యోగస్థులలో స్థానముండదు.

కాంగ్రెసు శాసనసభ్యుల సమావేశం

వాయిదా వేయగోరుట

శ్రీ కొండా వెంకటప్పయ్యపంతులు గారు ఎం. ఎల్. ఎ. యిట్లు ప్రకటించుచున్నారు:

వేలకు సూచనలగూర్చిన చర్చలు పూర్తియై ఫలితం తేలేవరకు కాంగ్రెసు శాసనసభ్యుల సమావేశం జులై 2 న జరుపక వాయిదా వేయుటమంచిది. నిస్సూగభ జూను 25 లే జరిగినా, దానికి సంబంధించిన సంప్రదింపులు యింకకొన్నాళ్ల వరకు జరుగగలవు.

కాంగ్రెసు వర్కింగు కమిటీ వారే, రాష్ట్రీయ శాసనసభ పార్టీలకు తగు ఉత్తరువులు సూచనలు యివ్వగలరు. పార్టీ సభలు వాటి కనుగుణంగా జరుపడం మంచిది. కనుక జులై 2 న ఏర్పాటుచేసిన సభ వాయిదా వేయుట ఉచితం.

అగ్నిదాహం

నిడదవోలు సమీపం మూలకొండ సాడులో ఈ 15 రాత్రి 50 ధాన్య కాలినవి. ఒకమనిషి కాలి మరణించినట్లు తెలుస్తున్నది. (స్వ. వి.)

తాడేపల్లిగూడెంలో ఈ 15 న 8 ధాన్య కాలినవి. సుమారు 4 వేల ఖరీదుచేసే ఆస్తి నష్టం అయిందని అంచనా. (స్వ. వి.)

ఆదవానిలో గడ్డివాములు కాలిపోయినవి. మూడువేలకు పైగా నష్టము కంటున్నారు.

కర్రలతో కమ్యూనిస్టుదండు

లేనాలి, జూన్ 22: జిల్లాలో సు కాంగ్రెస్ వైజ్ఞానికదళంవారు నిన్న రేపల్లెలో ఉద్రేకభరితులుగా మధ్యలో సుమారు 80 మంది కమ్యూనిస్టులు కర్రలతో పైకి రాగా ప్రజలు కర్రలు లాక్కొని తరిమినారు

క్రాప

లేనాలి తాలూకా క్రాపులో (కమ్యూనిస్టులు) రైతుసంఘంలో తేలిక 60 మంది సభ్యులు రాజీనామా నిచ్చి తిరిగి కాంగ్రెసులో జేరినారు.

స్మారకసభ

లేనాలి తాలూకా చేబ్రోలులో శ్రీ॥ శ్రీ॥ శ్రీ పాలపర్తి హనుమాయమ్మగారి స్మారక సభ 20 నేడిన జరిగింది. గోగినేని రత్నమ్మగారు సభ ఉద్ఘాటిస్తూ హనుమాయమ్మగారు 1930 నుండి కాంగ్రెసు ఉద్యమాలలో పాల్గొని జైళ్లకు పోయిన విషయాలు తెలిపారు. శ్రీ పిశాలాక్షి గారు, పి. జ్యోత్స్నమ్మగారు సంపూర్ణాయమ్మగారి జీవిత విశేషాలు తెలిపారు. సభవారు హనుమాయమ్మగారి కుటుంబానికి సానుభూతి తెలిపారు వందేమాతరం పాటతో సభ ముగిసింది.

శ్రీ హనుమాయమ్మగారు జూన్ 5 న కాలం చేశారు. వీరు చేబ్రోలు పౌరప్రముఖులు. (స్వ విలేఖరి)

దుష్టులు బట్టి

గుణ్టూరు మహమ్మదులు [illegible] కప్పు [illegible] యిచ్చుట [illegible] యిచ్చుట [illegible] ప్రభుత్వం వారిని బోరుమని పురమాడుట కుట్టు [illegible] తమకు ప్రాప్తి.

కాంగ్రెసు శాసనసభ్యుల సమావేశం

వాయిదా వేయగోరుట

శ్రీ కొండా వెంకటప్పయ్యపంతులు గారు ఎం. ఎల్. ఎ. యిట్లు ప్రకటించుచున్నారు:

వేలకు సూచనలగూర్చిన చర్చలు పూర్తియై ఫలితం తేలేవరకు కాంగ్రెసు శాసనసభ్యుల సమావేశం జులై 2 న జరుపక వాయిదా వేయుటమంచిది. నిస్సూగభ జూను 25 లే జరిగినా, దానికి సంబంధించిన సంప్రదింపులు యింకకొన్నాళ్ల వరకు జరుగగలవు.

కాంగ్రెసు వర్కింగు కమిటీ వారే, రాష్ట్రీయ శాసనసభ పార్టీలకు తగు ఉత్తరువులు సూచనలు యివ్వగలరు. పార్టీ సభలు వాటి కనుగుణంగా జరుపడం మంచిది. కనుక జులై 2 న ఏర్పాటుచేసిన సభ వాయిదా వేయుట ఉచితం.

అగ్నిదాహం

నిడదవోలు సమీపం మూలకొండ సాడులో ఈ 15 రాత్రి 50 ధాన్య కాలినవి. ఒకమనిషి కాలి మరణించినట్లు తెలుస్తున్నది. (స్వ. వి.)

తాడేపల్లిగూడెంలో ఈ 15 న 8 ధాన్య కాలినవి. సుమారు 4 వేల ఖరీదుచేసే ఆస్తి నష్టం అయిందని అంచనా. (స్వ. వి.)

ఆదవానిలో గడ్డివాములు కాలిపోయినవి. మూడువేలకు పైగా నష్టము కంటున్నారు.

కర్రలతో కమ్యూనిస్టుదండు

లేనాలి, జూన్ 22: జిల్లాలో సు కాంగ్రెస్ వైజ్ఞానికదళంవారు నిన్న రేపల్లెలో ఉద్రేకభరితులుగా మధ్యలో సుమారు 80 మంది కమ్యూనిస్టులు కర్రలతో పైకి రాగా ప్రజలు కర్రలు లాక్కొని తరిమినారు

క్రాప

లేనాలి తాలూకా క్రాపులో (కమ్యూనిస్టులు) రైతుసంఘంలో తేలిక 60 మంది సభ్యులు రాజీనామా నిచ్చి తిరిగి కాంగ్రెసులో జేరినారు.

స్మారకసభ

లేనాలి తాలూకా చేబ్రోలులో శ్రీ॥ శ్రీ॥ శ్రీ పాలపర్తి హనుమాయమ్మగారి స్మారక సభ 20 నేడిన జరిగింది. గోగినేని రత్నమ్మగారు సభ ఉద్ఘాటిస్తూ హనుమాయమ్మగారు 1930 నుండి కాంగ్రెసు ఉద్యమాలలో పాల్గొని జైళ్లకు పోయిన విషయాలు తెలిపారు. శ్రీ పిశాలాక్షి గారు, పి. జ్యోత్స్నమ్మగారు సంపూర్ణాయమ్మగారి జీవిత విశేషాలు తెలిపారు. సభవారు హనుమాయమ్మగారి కుటుంబానికి సానుభూతి తెలిపారు వందేమాతరం పాటతో సభ ముగిసింది.

శ్రీ హనుమాయమ్మగారు జూన్ 5 న కాలం చేశారు. వీరు చేబ్రోలు పౌరప్రముఖులు. (స్వ విలేఖరి)

దుష్టులు బట్టి

గుణ్టూరు మహమ్మదులు [illegible] కప్పు [illegible] యిచ్చుట [illegible] ప్రభుత్వం వారిని బోరుమని పురమాడుట కుట్టు [illegible] తమకు ప్రాప్తి.

కీ॥ శే॥ ముట్నూరి కృష్ణరావుగారు

శ్రీ జిలసూత్రం రుక్మిణీనాథశాస్త్రి

ముట్నూరి కృష్ణారావుగారు పుట్టింటి పెరిగింటి బందరులో. తండ్రి నాగభూషణంగారు ఉద్యోగస్థులు. అన్న వెంకటరత్నంగారు వకీలు. కృష్ణారావుగారినికని పురిటిలోనే తల్లి చనిపోయింది. నాగభూషణంగారు కృష్ణారావు గారికి మూడేళ్ళప్పుడు చనిపోయారు. ఉంగరాలు తిరిగిన గిరజాలు, పెద్దకళ్లు, గరుకుముక్కు సన్నని వెళ్లు, పెద్దచెవులూ గల చిన్నప్పటి రూపము. అమితమైన ఆవేశమూ, ఉద్రేకమూనూ బందరు హెచ్చూ హైస్కూలులో హైస్కూలు చదువు చదివారు. అప్పుడు హెడ్మాస్టరు కుంభకోణం కృష్ణమాచార్యులు గారు. ఆ చార్యులు గారి ప్రమాణికుడగా కృష్ణారావుగారికి పట్టుబడింది. కాలేజి కోర్సు నోబుల్ కళాశాలలో చదివారు. రఘుపతి వెంకటరత్నం నాయుడు గారు ప్రిన్సిపాల్ నాయుడుగారు కాలమానాన్ని గూడా గమనించకుండా తన సిద్ధాంతాలను నూరిపోసేవారు, నాయుడుగారి ముట్టూ విద్యార్థులు మూగి ఉండేవారు. కృష్ణారావుగారు నాయుడుగారి ముఖ్య శిష్యులు. లెక్కలు కృష్ణారావుగారిని చేరలేదు, లెక్కలక్లాసులో 'ఏమర్చన్న' చదువు కొంటూంటే వారు పోషల్ క్లబ్బులో మెంబరుగా చేరారు నాయుడుగారిని ఇంకా బాగా అర్థం చేసుకోవానికి. మొక్కపాటి సుబ్బరాయుడు, పేరిరాజు పెద బాపయ్య, భోగరాజు పట్టాభి సీతారామయ్యగార్లు కృష్ణారావుగారి మిత్రబృందం.

బ్రహ్మసమాజ మతంలో చేరారు

మద్రాసు క్రిస్టియన్ కళాశాలలో చదివారు. మిల్లర్ దొరగారి ప్రేస్బిటేరియన్ నాటకాల బోధా, వేదం వేంకటరాయశాస్త్రిగారి సంస్కృతబోధా విని ముగ్ధులైనారు. మద్రాసులో బ్రహ్మసమాజమత ప్రచారానికని బాబూ బిపిన్‌చంద్రపాల్ గారు వచ్చారు. ఆ ఉరవడి కృష్ణారావుగారిని ముగ్ధుల్ని చేసింది. పాల్ గారితో కలిసినారు. వంగదేశం వెళ్లారు, ఏడాది పాల్ గారితోనే తిరిగారు.

కలకత్తాలో మల్లిక్ గారి భవనంలో రవీంద్రనాథ్ టాగూర్, అరవింద ఘోష్, బాబూ బిపిన్‌చంద్రపాల్, సి. ఆర్. దాసు లాంటి హేమాహేమీలు జాతీయ సౌధాన్నిగూర్చి పథకాలు వేస్తూండేవారు. సంభాషణల్లో ఇంగ్లీషు వాక్యం, మాటా కొన్ని జేసి, తప్పు కింద కట్టి, తప్పు కింతా అని ఫైను విధించుకొంటూన్నంతగా ఆమధనము జరిగేది. కృష్ణారావుగారు సహజమైన హాస్యంతో అవన్నీ ఆకళింపు చేసుకొన్నారు.

బందరుకు తిరిగి వచ్చారు. గోదావరి దగ్గరగుంచి సుల్కమ్మ బాకా అప్పుడు కృష్ణాజిల్లా రాజకీయాలను ప్రచారం చేసే నిమిత్తం కృష్ణా జిల్లా సంఘం తరఫున కృష్ణాపత్రిక అప్పట్లో ప్రచారంఅయ్యేది. కొండా వెంకటప్పయ్యగారు, దాసు నాగేశ్వరరావుగారు దాన్ని నడిపేవారు. కృష్ణారావుగారు క్లబ్బుకు హాజరయ్యేవారు. ఖాళీగా ఉన్న కొరకాణా పత్రిక పనిమీద కృష్ణారావుగారి పాలబడ్డది. కొన్నాళ్లు దాన్ని జాజ్వల్యమానంచేశారు. మళ్లీ వెళ్లారు. 1905 లో బంగాళాదేశ విభజన జరిగింది. ఆ సర్దాలుతో దేశంలో ప్రబోధం, జాగరణదీయ కలిగినవి.

1906 లో దాదాభాయ్ నౌరోజీ అధ్యక్షతను కలకత్తా కాంగ్రెస్ జరిగింది. బాలగంగాధరతిలక్, లాలా లజపతిరాయ్, బాబూ బిపిన్‌చంద్రపాల్ గార్లు కపర్దీ, బరోడా, ఘోషాలు మొదలైన, గోపాలకృష్ణగోఖలే, సురేంద్రనాథ్ బానర్జి యిత్యాదులు బహుమాన్యులు కలుగుతూ కాలం గడిచినకాలం. ఆ కాంగ్రెసులో స్వదేశీ, స్వరాజ్, జాతీయవిద్య, విదేశవస్తు బహిష్కరణలు తీర్మానం అయినవి. కృష్ణారావుగారు లాల్, పాల్, బాల్ మతానుయాయి అయారు.

బందరులో కృష్ణా స్వదేశీ ఇండస్ట్రియల్ కంపెనీ పెట్టారు. భారతోద్యమాలు కలగాలనివి. వైశ్రాయి పర్యటన చేసే సందర్భత్తి అవకాశాలు యిచ్చింది. 10 వేలదాకా నష్టం వచ్చింది.

1906 లో గుంటూరు జిల్లా విడిపోయింది. ముట్నూరి కృష్ణారావుగారూ, కృష్ణారావుగారి మిత్రులూ తమ్మిశెట్టి రామయ్య సబ్బాయ్య గారితో మరో కృష్ణా కలసి బాబూ బిపిన్‌చంద్రపాల్‌ను రప్పించాలనికి ఆహ్వానించారు. తలలో అయిదువేలూ ఇచ్చుకొన్నారు. 1908 ఫిబ్రవరి నూర్చి నెలల్లో బాబూబిపిన్‌చంద్రపాల్ గారిచే రప్పించాలనిలో జాతీయ కాంగ్రెసోత్సవ చేయించారు.

1909 లో కృష్ణాత్రిగ్ర కృష్ణాజిల్లా సంఘంలో విడిపోయి వ్యక్తులపరం అయింది. 1910 లో కృష్ణారావుగారిని అయింది. అప్పటినుండీ దేశవాళీ కృష్ణారావుగారి నాన్న పనిచేశారు.

1911 లో ఆంధ్రోద్యమాన్నగూర్చి చర్చించారు 1917 లో బ్రహ్మసమాజ [illegible] పోయింది. ప్రజలు స్వరాజ్యవాదం, అన్నదికావాలని, మేధావంతులే

బందరులో స్మారకసభ

బందరు, జూన్ 25: స్వర్గీయ శ్రీ ముట్నూరి కృష్ణరావుపంతులుగారి స్మారకసభ నిన్నసాయంత్రం శ్రీశ్రీశ్రీ విమలానంద భారతీస్వామివారి అధ్యక్షతన తిలక్ చౌకులో సమ్మర్దంగా జరిగింది. కీర్తిశేషుని జీవితాన్ని స్మరిస్తూ పలువురు ఉపన్యసించారు. సభవారు సంతాప తీర్మానం చేశారు.

ప్రతిమార్చన చేస్తారనీ కృష్ణారావుగారు అన్నారు. వైదిక మత ప్రియులయ్యారు. 1917 లో బ్రహ్మసమాజ మతత్యాగం చేశారు. 1918-19 లలో గాంధిజీశకంరిల ఎత్తిండి. అరవింద, రవీంద్రుల భావాలలో నేను హంగట్టి కృష్ణారావుగారు గాంధిజీ మతాన్ని అవలంబించారు.

జలియన్ వాలాబాగ్ దురంతాలప్పటి నుంచీ తలపాగా, పెద్దలాల్చీ, చేతికర్ర, బందరు మోటు చెప్పుల వేషాన్ని స్వీకరించారు.

1929 లో కృష్ణాంధ్రపత్రికాసన్మానం జరిగింది.

1930 ఉప్పుసత్యాగ్రహంలో ఈయన ఆంధ్రుల నిచేత పత్రిక మూసివేశారు. జైలుకెళ్లారు.

కృష్ణారావుగారిభార్య నిష్ఠల వారి ఆడబడుచు వీరికి ఒక్కకుమారుడు (నాగభూషణం) ఇద్దరు కుమార్తెలు. పెద్ద మ్మాయి వసంతలతా దేవిని వంగల శివరావుగారికి యిచ్చి సంస్కరణ వివాహం చేశారు. రెండవకుమార్తె దొడ్ల రాఘవయ్యగారి కోడలు. వసంతలతాదేవి, నాగభూషణమూ చనిపోయారు. కృష్ణారావుగారికి చనిపోయే సరికి 68 సంవత్సరాలు.

బ్రిటిష్‌పతాకం చూసి డిగాల్ మండిపడ్డాడు

లేడీస్పియర్స్ ప్రకటన

కాన్బెల్, జూన్ 24: పారిస్‌లో ఈ మధ్య పెద్దయెత్తున పరేడ్ జరిగింది. జనరల్ డిగాల్ సాల్యూట్ తీసుకొన్నాడు. ఆ సందర్భంలో ఫ్రీడ్ ఫ్రియర్స్ సంచార ఆసుపత్రివారు ఫ్రెంచిపతాకంలో పాటు బ్రిటిష్‌పతాకాన్నికూడా ఎగురవేశారు. అదిచూచి డిగాల్ మండిపడ్డాడట. ఆ క్రోధంతో ఆఆసుపత్రిని మూడు రోజులలో మూసివేయవలసిందనీ, అందులోని బ్రిటిష్‌వారినందరినీ వారి దేశానికి పంపించివేయవలసిందనీ ఆతడు ఉత్తరువు చేశాడట. ఉత్తరువులు ఖచ్చితంగా అమలుజరిగాయట.

ఈ విషయాన్ని, సెనక నిరిగూ, లెబనాన్లలో బ్రిటిష్‌ప్రతినిధిగా ఉంటిన సర్ ఎడ్వర్డ్ స్పియర్స్ భార్య తెల్లపించింది. ఆ విడ ఆ ఆసుపత్రి ముగాతో కలిసి నిరిగూ, లిబియా, ఉత్తరాఫ్రికా, ఇటలీ, ఫ్రాన్సురంగాలలో 21 వేలమంది ఫ్రెంచి సైనికులకు ఉపచారాలు చేసింది. ఈవిడ నవలారచయిత్రి. మేరీగార్డన్ అనేపేరుతో నవలలు వ్రాసింది.

స్వాతంత్ర్యంకోసం చేసిన సేవే గణనీయం

లైన్స్ పట్టణ మేయరు, లోగడ ఫ్రెంచ్‌వారు హెరియట్ సోషలిస్టు రాడికల్ పార్టీ మీటింగులో మాట్లాడుతూ బ్రిటన్‌తో స్నేహం ఉండాలనీ, తొలగించరాని చిక్కులుండవనీ, స్వాతంత్ర్యంకోసం ఎంతత్యాగంచేశారన్నదే గణించతగ్గదనీ, అంతర్జాతీయ వ్యవహారాలలో స్థానానికి ప్రాధాన్యం ఉండాలనీ అతడన్నాడు.

డీగాల్ రాజకీయ సంస్కరణలను మెచ్చుకొంటూ సైతిక సంస్కరణలు కూడా అవసరం అన్నాడు.

కాంగ్రెస్‌నిర్ణయమును అంగీకరించు ఒడంబడిక

శ్రీరాజగోపాలాచారిగారు యిచ్చిరి

(స్వకీయ విలేఖరి)

బొంబాయి, జూన్ 23: రెండవనాటి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభకు ధూలాభాయ్ దేశాయి గారిని ఆహ్వానింప కీలైన యెడల చాలా సేలలకు పూర్వమే ఈ విధమైన రాజీని ఊహించియుండిన శ్రీ రాజగోపాలాచారిగారిని యెందుకు ఆహ్వానింప వీలుకాలేదు? అని రాజకీయ వ్యాఖ్యాతలు అడుగుచున్నారు. ఈ ప్రశ్నకు స్థానికపత్రిక యొకటి సమాధాన మొసంగుచున్నది. ఆచారిగారిని ఆహ్వానించు విషయమై పూర్వసభలో ప్రస్తావన జరిగెనని తెలియుచున్నది. ఆసభలో కాంగ్రెసు కట్టుబాట్లను అనుసరింపవలెనని కొన్ని సభ్యులు "ఇతర సమయములలో ఆచారిగారి అభిప్రాయములు అమూల్యమైనవి గానే వుండును. కాని యిప్పుడు మనము వేవెల్ ప్రతిపాదనలను అంగీకరించుటలో యిమిడియున్న సిద్ధాంతమును గూర్చి చర్చించుచున్నాము. ఆచారిగారు కాంగ్రెసులో వాల్గణాల చందాదారుగూడ కానిసమయమున మనచర్చ ఆచారిగారికి ఘబ్బందికలిగించును" అని చెప్పిరట. మద్రాసు కాంగ్రెస్ ఎసెంబ్లీ నాయకర్వయునకు గూడ రాజీనామాయిచ్చి కాంగ్రెస్ ప్రతినిధిగా వుండు హక్కును ఆచారిగారు కోల్పోయిరి. అందుచే "ఇట్టిసందర్భములో, మద్రాసు కాంగ్రెస్ మంత్రివర్గ మాజీప్రధానిగా మీరు సలహాదారు యెట్లుహాజరు కావిలనును? అని ఆయనను అడిగినట్లు కనబడుచున్నది. సభలో పాలానా అజన్ గారును, గాంధిమహాత్ముడును వేవెల్ ప్రతిపాదనలను కొన్నిమార్పులతో అంగీకరించి నట్టయిన కాంగ్రెసు నిర్ణయమును కాంగ్రెసు మార్గదర్శకత్వ క్రియ తాను అంగీకరించునను సూచనవాణి వాగ్దానమును వర్కింగ్ కమిటీవారు ఆచారిగారివంకి పంపగలని విశ్వసింపబడుచున్నది. ఈ సందర్భమున ఒక్క విషయము చెప్పవలసి. ఆచారిగారు యిచ్చిన మూడు రోజులవ్యవధి. ఈ కాలములో ఆయన కాంగ్రెసు ఆశయ నిర్ణయ, మహాత్ముని తోను భూలాభాయి దేశాయి గారితోను ప్రత్యేకంగా స్వల్ప కాలము సంభాషణలు జరిపినట్లు తటస్థపడి, వర్కింగుకమిటీ సభ్యులు రేపు అభిప్రాయములు అంగీకరింపవలెనని బలాత్కరించి లేదు. తమకు గల తీవ్రాభిప్రాయములను ఆచారిగారితో చెప్పి వర్కింగుకమిటీ సభ్యులుగూడ ఆమోదం యిబ్బందిపెట్టలేదు.

హిందూమహాసభవారి ప్రతికూల్యము

పూనా, జూన్ 23: అ. భా. హిందూ మహాసభ కార్యదర్శులు వారు డివిజనుల సమావేశము వేవెల్ ప్రతిపాదనలను సర్వథా వ్యతిరేకముగా నిర్ణయించిరి. నేటి చర్చలను దృష్టిలో వుంచుకొని వేవెల్ పథకముపై ఒక తీర్మానము వ్రాయ సభవారు ఆగ్రహితోకూడిన ఉపసంఘము నేర్పరిచిరి. ఈ ఉపసంఘములో డా॥ శ్యామప్రసాద్ ముఖర్జీ, డా॥ మూంజీ, శ్రీ భోపాట్కర్, శ్రీ ఆస్తోష్‌లాహిరీ, శ్రీ మనోరంజన్ దౌదరీ, శ్రీ వి. ఎ. దేశ్‌పాండేగారలు సభ్యులు.

కార్యవర్గ సభ్యులలో సత్యధిక సంఖ్యాకులు సమర్థనీయులు వులకును, మహమ్మదీయులకును సమాన ప్రాతినిధ్య మొసంగు సూచనలకు తీవ్రమగు అభ్యంతరి సలియున్నిరని తెలియుచున్నది. వేవెల్ పథకము కేవలము అన్యాయమని సభవారు తలచినట్లును, ఈ అన్యాయమును ప్రతిఘటించుటకు సమర్థమైన చర్యగైకొనవలెనని అభిప్రాయ పడినట్లును తెలియుచున్నది. (అ. ప్రె.)

ఖగోళశాస్త్ర మహాసభ

రాజమహేంద్రవరంలో సమావేశం

రాజమహేంద్రవరము, జూన్ 22: రాజమండ్రి గౌరమీ విద్యాపీఠమువారు ఏర్పాటుచేసిన ఖగోళశాస్త్ర మహాసభ నిన్న హిందూసమాజములో కేశిరాజు సత్యనారాయణగారి అధ్యక్షతన ప్రారంభమైనది.

డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు, రెడ్డిపరులును సభ జయప్రదముగా జరుగవలెనని కోరుచు సందేశములను పంపారు.

మదరాసు విశ్వవిద్యాలయ, రీడరు డాక్టరు ఆర్. వైద్యనాథస్వామిగారును, సుమారు 80 మంది పండితులును సభలో పాల్గొనుచున్నారు.

కలెక్టరు శ్రీ పి. సి. సుందరం అయ్యంగారు సభ ప్రారంభిస్తూ ఆంధ్రదేశములో ఆరుగురు మంచాంగకర్తలున్నారని తెలిపారు. కొందరు వారు కాంగ్రెసు వారుకాని, కాంగ్రెసు వారుకాని యీ శాస్త్రమునకు తగిన ప్రాత్యేగా విద్యుల లేదన్నారు. కాంగ్రెసుల శ్రీనివాస జగన్నాథరావు సంగులుగారును, వారికుమారులు శ్రీ వి. జె. గోపాలరావుగారును గౌరవవిద్యాపీఠము స్థాపించి శాస్త్రజ్ఞులను చేయుచున్న సేవను కొనియాడినారు.

శ్రీ వి. గోపాలరావు గత సంవత్సరపు విద్యాపీఠ నివేదికను చదివి వినిపించారు. పదో పెంబరాపేరం, శ్రీ బిర్లా అప్పారావుగార్లు ఒకి 22 నుండి పంచాంగములు ఖగోళశాస్త్రమును సంబంధించిన వ్యాసములు ప్రచురించినని తెలిపారు. సభ జరుగుచున్నది.

అందము - సుఖము...



తేలికగా నడవటానికి మీ పాదరక్షలలో అందము - సుఖము గమనింపవలెను.

మెత్తగా ప్రయాణం చేయటానికి మంచి టైర్లు మీ రాదుకు బిగించుకొనవలెను.

THE MARK OF SERVICE

ఇండియా టైర్ & రబ్బర్ కంపెనీ(ఇండియా)లి॥

IT.39

నమ్మకమైనది, నిరపాయమైనది



విశిష్టమైన దినుసులు చేర్చబడిన కారణముచేత తలనొప్పులకు, ఇతర బాధలకు యాస్పిల్ అమోఘమైన నిరపాయమైన ఔషధము.

యాస్పిల్

నిముషాలమీద పనిచేయు నమ్మకమైన నిరపాయమైన

మూడు బిళ్లలు ఒక అణా.

ఓరియంటల్ ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, బొంబాయి

OPIL. 3—TL.

భయమెందుకు

మందులేనేలేదన్న మహాకుష్ఠులకు, నవ మేహ, వెగ, నవవ్యాధులకు:—

"లెప్పర్ క్యూర్"

రూపుమాపి సంపూర్ణారోగ్యం సమకూర్చుతోంది!!

లక్ష్మీ & కో (రిజిస్టర్డు) H.O. వాల్తేరు RS

బ్రాంచి 2/135, బాజ్జే, పో.బా నెం 137, మద్రాసు



టక్ టక్ టక్

ఇవుడే మొదలు, రసజ్ఞుడైనవాడు తనకు యిష్టమైన (రిథం) బ్రాండు సిగరెట్టును దుట్టి ప్రతి పీలుపులోను సంతోషకరమైన హాయిదనము వెలిబుచ్చును. అది యెంత తృప్తికరంగావుంటుందో అంత మనోజ్ఞంగా వుంటుంది. ఈ (రిథం) సిగరెట్టును వారిచూడుడు. దానిని మీరు వదలరు.

Rythm
The Cigarettes With a LUXURY BLEND

నోటీసు

చిత్తూరు సబ్ కోర్టు

అసలు నెం. 5/44 రు

వాదులు:—1. గుంటిమడుగు రామన్న, 2. మైసూరు వెంకట్రామరాజు గార్డియన్ తండ్రి వెంకట్రాజు.

ప్రతివాదులు:—గాదిరాజు వెంగమ్మ, యితరులు.

చిత్తూరు డి॥ పుత్తూరు డి॥ నారాయణవనం తాలూకా 1. శ్రీ బొమ్మరాజుపురం, 2. నారాయణపురం, 3. అలిమేలుమంగాపురం, 4. కుమార బొమ్మరాజుపురం, 5. యెరికంబట్టు, ఈ అయిదు గ్రామములలో పై నెంబరులో గాదిరాజు వెంకట్రాజు కుమారుడు లేట్ మైసూరు వెంకటసుబ్రహ్మణ్యంరాజు యెస్టేటుకు సంబంధించిన భూములను లాట్లువారిగా తే 1-7-45 దీలు మొదలు 30-6-50 దీలు వరకు అను అయిదు సంవత్సరములకు నాగుబడి యిజారాకు యిచ్చుటకు బహిరంగ యేలము చిత్తూరు సబ్ కోర్టువద్ద తే 30-6-45 దీలు మధ్యాహ్నం 11-30 గంటలకు పై యెస్టేటు రిసీవరు వారివల్ల జరిపింపబడి యేలములో జూస్టిసవాల్ నారాయణకి సదరు యిజారా యివ్వబడును. యేలములో యిజారాకు వచలు భూములను పై నెంబరులోని వారులు గాని, ప్రతివాదులు గాని, వాగ్లు యేజంట్లు గాని, యేలము తేదికి పూర్వముగాని, పిదప గాని, ఇతరులకు పరాధీనము చేసేట్లు యెలాంటి తగరార్లు కలిగినను, సదరు తగరార్లవల్ల జూస్టిసవాలుదారుకు కలుగు కష్టనష్టములకు రిసీవరువారు యే మాత్రము జవాబుదారి కారు. యేలము కండిషన్లు వగైరాలు రిసీవరువారిగ్రద్ద తీసుకొనవచ్చును.

2. పై యెస్టేటుకు చేరవల్సిన ప్రోనోట్లు, అడుమానములు వగైరాల మొత్తములుగాని యితర బాకీలుగాని రిసీవరువారికి చెల్లించవలసినదేగాని యితరులకు చెల్లించిరయెడల చెల్లదు.

టి. కే. టి. ఎస్. ఆర్. తాతాచారి,
బి. ఏ., బి. ఎల్., రిసీవరు, చిత్తూరు.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

కందిపప్పు సప్లయి

ఎం అండ్ ఎస్ ఎం రైల్వేకు 1945 జూలై మొదలు సెప్టెంబరువరకు మూడు మాసములు కందిపప్పు సప్లయి చేయుటకు మద్రాసు సిటీలోని వర్తకులనుండి మార్కేమీ సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

సప్లయి చేయుటకు కందిపప్పు శ్రేష్ఠమైనదై యీ సంవత్సరపు పుటదై వుండవలెను. మంచి రుచి, వాసన కలిగి వుండి దానిలో పొట్టుగాని, కల్తీగాని వుండకూడదు. పప్పు వుడికే కాలము 30 నిమిషములకంటె హెచ్చుగా వుండకూడదు.

కావలసిన సరుకు మొత్తము 375 టన్నులు. పైన తెలిపిన మూడుమాసములలో సదరు మొత్తము మాసమునకు 125 టన్నుల వంతుల సమానముగా సప్లయి చేయవలెను.

రాయపురం, రైల్వే స్టాప్ డిపోకు ఉచితముగా డెలివరీ యిచ్చునట్లు ఒక్కొక నికరము యింపీరియల్ మణుకుకు అనగా అమ్మకము పద్దు, గోనెల ఖరీదు చేర్చి, మూడునెలలకున్ను, ఒకే రేటు తెలియపరచవలెను.

సప్లయి చేయదలచిన కందిపప్పు మచ్చు 6 పౌనులకు తక్కువ కాకుండ, టెండరు ముగింపు తేదీకి ముందుగా పంపవలెను. 1945-వ సం॥ జూలై 3వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు టెండర్లు ముగింపబడును.

మద్రాసు పార్కు టౌన్, ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే పేమాస్టర్, అండ్ క్యాషియర్ పద్దు ధరావతు మొత్తము రు 250/- లు చెల్లించి సదరు చలానా రశీదును టెండరుతో జతపరిచి పంపవలెను. ఆ ధరావతు సొమ్ము తిరిగి వాపసు చేయబడును.

గెలుపొందిన టెండరుదారు లోగడ చెల్లించిన ధరావతు సొమ్ము కాక అదనముగా రు 1000/- నగదు డిపాజిటు, కంట్రాక్టు సక్రమముగా నిర్వహించుటకుగాను చెల్లించవలెను. దీనికి వడ్డీలేదు.

చెక్కులుగాని డిమాండు డ్రాఫ్టులుగాని అంగీకరింపబడవు.

దీనికి వేరే ప్రత్యేకముగా టెండరు పాచము నిర్ణయింపబడలేదు. టెండరుదారు తన టెండరును మామూలు బాబులో పంపవచ్చును.

తక్కువ టెండరుగాని మరి దేని టెండరుగాని అంగీకరింపవలసిన బాధ్యత కంపెనీవారిది లేదు. అవసరమైనయెడల కంట్రాక్టులో కొంతభాగము యిచ్చుటకు టెండరుదారికి అధికారము కలదు.

Park Town
Madras.
22—6—45

Dy. General Manager.
(War Planning.)

ఈశ్వర్స్ గనోక్వెల్
అన్నిసెగలనుఅధ్భుతముగతగ్గించును
(అన్నిమందులపాత్రలలో)
ఈశ్వరధార్మసీ, రాజమండ్రి

బొంబయిలో కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు

అసఫలీగారి ఆరోగ్యం బాగుగా చేడింది. మనిషి సహాయంలేక అడుగువేయరానిస్థితి



రాష్ట్రపతి ఆజాద్, కూడా చాలాచిక్కిపోయినారు.

బాబు రాజేంద్రప్రసాద్ ఆచార్యకృపాలనీ

భద్రతాసంఘంలో పోలెండుకు సభ్యత్వం

మాస్కోలో కుదిరిన ఒడంబడిక ఫలితం

శాన్ ఫ్రాన్సిస్కో, జూన్ 24: పోలెండు సమస్య ఎట్టకేలకు పరిష్కారమైంది. ఇందువల్ల పోలెండుకు అంతర్జాతీయ భద్రతాసంఘంలో స్థాపనా సభ్యత్వం లభించింది. మంగళవారంనాడు మిత్రరాజ్యాల ప్రజాళికపై సంతకాలు జరిగే టప్పుడు పోలెండుకు స్థానం ఇస్తారు.

పోలెండు కొత్త తాత్కాలిక ప్రభుత్వం విషయమై మాస్కోలో జరిగిన ఒడంబడిక లండనులో బ్రిటిషు రాజకీయ వర్గాలలో ఉత్సాహం కలిగించింది కాని లండనులోని పోలెండు ప్రభుత్వానికి చెందిన ఒక పెద్ద మనిషి ఈ ఒడంబడికవల్ల పోలెండు స్వాతంత్ర్యం వినాశన మార్గంలో మరొక అడుగు ముందుకు పడిందన్నాడు. అటువంటి ప్రభుత్వాన్ని గుర్తించడం, పరదేశానికి చెందిన కమ్యూనిస్టుపార్టీ పెత్తనం కింద ఏర్పడిన నియంతృత్వాన్ని ప్రపంచానికి మసీపూసి మారేడుకాయ అని చెప్పడమే ఔతుంది. ఈ పరిస్థితులలో పోలెండులో స్వేచ్ఛగా, విశ్వాసంగా ఎన్నికలు జరుగవు.

కొత్త ప్రభుత్వంలో మూడువంతుల స్థానాలు లుబ్లిన్ కమిటీలోని కమ్యూనిస్టు చేతుల్లోనే ఉన్నాయి. కొత్తగా చేరిన సభ్యులు మొత్తం సభ్యులలో 4 వ వంతో, 5 వ వంతో ఉన్నారు. పోలెండు ప్రభుత్వాధిపతిగా ఉన్న బీరట్ సోవియట్ పారుకు. సంవత్సరం కిందటివరకూ అరనిషేరు పోలెండులో యెవరికీ తెలియనే తెలియదు. అని ఆ పెద్ద మనిషి అన్నాడు.

మోలటాన్ వల్లగానీ, బ్రిటిషు, అమెరికన్ రాయబారులవల్ల గానీ ఒత్తిడి, సలహాలూ ఏమీలేకుండానే పోలెండువారు తమలో తాము ఒక ఒడంబడికకు రావడం శుభసూచకం అని 'అబ్జర్వర్' పత్రిక విలేఖరి వ్రాశాడు.

లండన్ పోలిష్ప్రభుత్వము

అమెరికా అంగీకరింపదు

వాషింగ్టను జూలై 23: లండను పోలిష్ ప్రభుత్వమునుయిచ్చినవరలో అమెరికా ప్రభుత్వమువారు అంగీకరించియుండిరి. ఈ అంగీకారమును ఉపసంహరించుకొన అమెరికాప్రభుత్వము వారు సంకల్పించుకున్నారు. యాల్టా ఒప్పందము నమలరించి వారాన్సాలో తాత్కాలికముగా యేర్పడు క్రొత్తపోలిష్ తాత్కాలిక ప్రభుత్వమును అమెరికా యిరుమిత అంగీకరించదు.' అని అమెరికామంత్రి జోసెఫ్ గ్రూగారు నేడు చెప్పిరి.

క్రొత్తగా యేర్పడనున్న పోలిషు తాత్కాలిక ప్రభుత్వము స్వేచ్ఛగాను, నిరాటంకముగాను ఎన్నికలు జరుపు ఉద్దేశ్యమును వాగ్దానం డి ప్రకటించునప్పుడు బ్రిటిషు, అమెరికన్ ప్రభుత్వములు దానిని అంగీకరించును' అని రాయిటర్ డిప్లమాటిక్ విలేఖరి నేడు వ్రాయుచున్నాడు.

స్వేచ్ఛగాను, నిరాటంకముగాను ఎన్నికలు జరిపి, ప్రభుత్వమునందుండు వారి పేర్లన్నిటిని ప్రకటింపగానే యీ క్రొత్త ఒడంబడికననుసరించి క్రొత్త ప్రభుత్వమును ఉభయులు అంగీకరింపెదరు.

మదరాసులో తెలుగు హరికథ

జార్జిటౌనులో 31 తెల్లిరానుకూలీయందు శ్రీరామకృష్ణ చైతన్యసుందరమంగు ప్రతి రాత్రి 9 నుండి 11 వరకు ప్రముఖుల వెంకటనరసింహదాసుగారు, ఆంధ్రుల్లనాంయణదాసుగారి సంపూర్ణ యథార్థరామాయణం హరికథ చెప్పుచున్నారు. మొత్తం 40 రోజులు పట్టును.

1942లో సర్వత్ర ఒకేనినాదం

'స్వరాజ్యం ఇవ్వండి - దేశం వదిలిపొండి'

రష్యా రచయిత అభిప్రాయము

మాస్కో జూన్ 23: "ఆకలితో అలమటించే ప్రజలు గుండెలు దిగులుకు పోయినవారు, కాళ్లు పూరిపుపకలు, నరాలు కర్మంలోనుంచి పొడుచుకువచ్చేవారు వ్యాధితో జీర్ణించిపోయినవారు — బాలిగాల్పే దీన దృశ్యం. ఆదీన దృశ్యం చూచిన జ్ఞాపకం మా జన్మాంతం నిలిచి ఉంటుంది" అని సోవియట్ రచయిత యం. వి. మిఖీవ్ భారతదేశ ప్రయాణాన్ని గురించిన వ్యాసంలో వ్రాశాడు.

1942 లో కాంగ్రెసు సమావేశం నడ్డిన "స్వరాజ్యం ఇవ్వండి - మా దేశం వదిలిపొండి" అన్నమాటే సర్వత్రా విని పించిందని వ్రాశాడు.

భారతదేశంలో కూలికారు చాల. మన దేశంలో ఇద్దరు నౌకర్లను పెట్టుకుంటే అమర్యాదకాని అక్కడ కనీసం 12 మంది ఉంటారు. భారతీయులు ప్రయాణంచేసే రైళ్లు గంటకు 20 మైళ్లు పోతవి. తెల్లవాళ్లకు స్పెషల్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు చల్లదనమిచ్చేవి ప్రతిపెట్టెలోను స్నానాల గదులు అమర్చి ఏర్పాటుచేస్తారు. ఇదే భారతం. ధనికులు, నిర్ధనులు"నని యీ రచయిత వ్రాశాడు.

రాజేంద్రప్రసాద్, నెహ్రూల ప్రయాణం

బొంబాయి, జూన్ 24: పండిత జవహర్‌లాల్ నెహ్రూ - డాక్టరు రాజేంద్రప్రసాద్ ఈ సాయంత్రము కలకత్తా మెయిలులో బయలుదేరి బొంబాయి వదిలిపెట్టినారు. పండిత నెహ్రూ అలహాబాద్ వెళుతున్నారు. రాజేంద్రప్రసాద్ పాట్నా వెళుతున్నారు.

పట్టణ వార్తలు

వాయిదా

మద్రాసు రాష్ట్రీయ మ్యునిసిపల్ ఉద్యోగస్థుల ఫెడరేషన్ మహాసభ (22, 23 లలో గుంటూరులో జరగవలసింది) వాయిదా వేయబడింది. ఎప్పుడు జరిగేదీ ముందు తెలియజేయడమగునని ఫెడరేషన్ ప్రధానకార్యదర్శి కె. బాబురావుగారు తెలుపుకున్నారు.

సైకిల్సు సప్లయి

సైకిల్సు సైకిలుభాగాలు అన్ని జిల్లాలకు యిరవరకు వాడుకనుబట్టి, గ్రూపులుగ నిర్ణయించి కోటాలను సివిలు సప్లయిసు కమిషనరు నిర్ణయించెను. దినుమతిదారులు జిల్లాలకు కోటావారిగా సప్లయి చేయాలి. ఇందువల్ల ఒకజిల్లా సప్లయి అయేవరకు యింకొకజిల్లా వేచియుండ నవసరంలేదు. మదరాసులో యిప్పుడనుసరిస్తున్న ప్రత్యేక వ్యక్తులకు పెర్మిటులపద్ధతి యింకముందుండదు. కావలసినవారు వ్యాపారస్థులనే అడుగుచే, వారు అధికారుల అనుమతి పొంది సప్లయి చేయుదురు.

చంద్రగ్రహణం

కాల్పోలేమను కమిషనరుగారు యిల్లు వ్రాస్తున్నారు:—

25 వ తేదీ సోమవారం రాత్రి 8 గం. నుండి 11-30 గం. వరకు చంద్రగ్రహణముండును. ఎక్వేరియమునకు దక్షిణమున సముద్ర స్నానాలకు ఏర్పాటులు చేయబడెను. తిరువళిక్కేణి, సాంతోము, బైపిలురోడు సముద్రతీరాలందు మూడు చోట్ల ప్రథమ చికిత్సా యేర్పాటులు చేయబడెను. సూచనలుంటాయి కనుక జుంబుట్టేలోనునీటికి పోరాదని హెచ్చరింపబడెను. కొళాయిలలో నీరు యెక్కువ వచ్చే యేర్పాటులు చేయబడును.

నూతన అంతర్జాతీయ సంస్థ ఛార్టరు

ప్రధాన విషయములు

శాన్ ఫ్రాన్సిస్కో, జూను 23: మిత్రదేశముల ప్రతినిధులు 50 మంది శాన్ ఫ్రాన్సిస్కోనగరంలో నూతన అంతర్జాతీయ సంస్థ ఛార్టరు తయారుచేసిరి. ఈఛార్టరులో కొందరు సంతకములు చేసిరి. ఇంకా కొందరు చేయవలసియున్నారు. సంతకములుచేసిన 5 పెద్ద రాజ్యములవారు, ఇతర దేశములలో సగముతను దేశ శాసనసభలలో దానిని ధృవపరుపవలసియున్నది. ఇది జరిగినప్పుడు నూతన ప్రపంచసంస్థ అమలులోనికి వచ్చును.

ఈ ఛార్టరు ముసాయిదాలో ఈక్రింది 5 విషయము లుండును.

(1) సంతకములు చేసిన ప్రతినిధులతో కూడిన జనరలు ఎసెంబ్లీ. 11 దేశములవారితోకూడిన కౌన్సిలు ఈ కౌన్సిలు అంతర్జాతీయ స్థితిగతులను పరిశీలించి, చర్చించి సలహాలు చేయు అధికారము కలిగి యుండును. దుర్మార్గము చేయువారిపై చర్చలను ఆమలుచేయవలెను వుత్తరువుగావించు అధికారము దానికి వుండదు.

(2) భద్రతా సంఘము. దీనిలో 5 గొప్పదేశములవారు శాశ్వత సభ్యులుగా వుందురు. అంతర్జాతీయ తగాదాలను శాంతియుతముగా పరిష్కరించు ప్రయత్నములు విఫలమైనప్పుడు ప్రపంచములో పోలీసు పనులకు ఉపయోగపడుటకై తమ సేనల నివ్వవీరు వాగ్దానము చేసెదరు. ఈ సంఘము చేయు గొప్ప నిర్ణయములన్నిటిని ప్రతి సభ్యదేశము అంగీకరింపవలెను. తాను ప్రతిఘటించుయే సూచన పైపు ఒక సభ్యదేశము వీటిలో చేయవచ్చును. కార్యపద్ధతికి సంబంధించిన సూచనలను మాత్రము యిట్లు వీటిలో చేయ వీలులేదు. ఆర్గురు యితర సభ్యులు ఒక జనరల్ ఎసెంబ్లీచే రెండేండ్లవరకు ఎన్నుకొనబడుదురు.

(3) 18 దేశములవారితోకూడిన సాంఘిక, ఆర్థికసంఘము. యుద్ధమునకు కారణభూతమగు ఆర్థిక, సాంఘిక స్థితులను తొలగించి, ప్రపంచాభివృద్ధి చేకూర్చుటకు ఈ సంఘమువారికి విశేషాధికారములు వుండును.

(4) అంతర్జాతీయ న్యాయస్థానము. ఈ న్యాయస్థానమునకు అంతర్జాతీయ తగాదాలు పంపబడును.

(5) అస్వతంత్రప్రజల పరిపాలనకై ధర్మకర్తృత్వసంఘము.

ఛార్టరును అమెరికను కాంగ్రెసు గృహపరుచునని అమెరికను రాజకీయ పరిశీలకులు గట్టిన మ్మకముతో వున్నారు. కాని బర్లిన్‌వద్ద చర్చిల్, స్టాలిన్లు కలిసికొనపోవునపుడు ప్రెసిడెంటు ట్రూమన్ పత్రమును తనతో తీసికొని వెళ్లి వీలగునట్లు కాంగ్రెస్ దానిని పునరుద్ధరించును ఆశలు జెముకకు పోవుచున్నవి. ఈ ఛార్టరును కాంగ్రెస్ గృహపరచుటకు ఒక నెలపట్టును. కాంగ్రెస్ వారు సకాలమున పత్రమును గృహపరిచిన యెడల అంతర్జాతీయ రాయబారములలో అమెరికా వారి సద్భావచిహ్నంగా ప్రెసిడెంటు ట్రూమను దానిని నాయకత్వయథపు తీసికొనివోవును.

రాబోవు భద్రతాసంఘసభ

రాబోవు మిత్రదేశముల భద్రతాసంఘ సభ ఆగస్టులో లండనందు జరుగునని నమ్మకముగా తెలియుచున్నట్లు రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాయుచున్నారు.

పు. సుందరయ్యగారిపై పోలీసు కేసు

వదులుకోమని మేజిస్ట్రేటు ఉత్తర్వు?

బెజవాడ జూన్ 25: శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యగారిపై పోలీసువారు పెట్టిన దావాను వదులుకోవలసిందిగా జిల్లా మేజిస్ట్రేటు ఉత్తర్వుచేసినట్లు రూఢిగా తెలుస్తున్నది. నిడుమోలులో చేసిన ఉపన్యాసానికని పోలీసువారు గతమాసం సుందరయ్యగారిని అరెస్టుచేశారు. ఈ 11 న బెయిలుమీద విడిచారు.

ఈతచెట్టు సూర్యనమస్కారాలు

నరసాపురం తాలూకా చల్లపల్లి గ్రామంలోని ఒక మామిడితోటలో సుమారు వారం రోజులనుంచీ ఈతచెట్టు ఒకటి ప్రొద్దు పొడిచేవేళకు నేలకొరిగి ప్రొద్దుగ్రుంకే వేళకులేచి నిలుస్తున్నది. ఈవింత చూసే నిమిత్తం అనేక గ్రామాలవారు వచ్చి పోతున్నారు. (ఒ. వి)

మదరాసు ధరలు

మదరాసు, జూన్ 25:

చేరుసెనగ; (531 పౌ॥ లా॥ 1-కి ఎక్సు కోస్తా గిద్దంగులు) క్రొత్తరకం మెషిన్‌పప్పు డిలివరీ ఆప్సుపెల 58-8-0 59-0 0 చేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గలది) 1-కి చెక్కురకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ (సేల్స్‌టాక్సుతో సహా) డు. 133-0-0 కొబ్బరి నూనె 38 పౌనుగల డబ్బా 1-కి 19-4-9 కొబ్బరి కాయలు (సిలోనురకం) 1100-కి 130-0-0 150-0-0: రెండోరకం కొరడాచెరి 95-0-0. 105-0-0: ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సు పెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుగలది 195-0-0. చక్కెర: కాన్పూరు 52-6 0 53-4-0.

బంగారు: వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు పవరను 1-కి (రిల్లరర్లర) 53-0 0 పెట్లా బంగారు తులం 78 8 0. పీపువెండి తులము 100-కి (రెడి) 136 0-0 తులం వెండి 1-కి 1-7-0

నూలుధరలు

మధురమిల్సు:— 20 నెం. బూడిదెరంగు (10 పౌ) రూ. 11-9-0. 40 నెం. బూడిదెరంగు (10 పౌ) 17-14-0. 60 నెం. బూడిదెరంగు (5 పౌ) 19-0-0. 80 నెం. బూడిదెరంగు (5పౌ) 25-0-0. కోయంబత్తూరు మిల్సు: నెం. 20½ కంబోడియా (10 పౌ) 11-10-0 40 నెం. కామధేను (10 పౌ) 17-14-0. 40 నెం. ఇతరరకాలు (10పౌ) 17-14-0. 60 నెం. భారతి మెదటిరకం (5 పౌ) 19-0-0. 60 నెం. కాటన్ (5 పౌ) 19-0-0. 80 నెం. ఇతరరకాలు (5 పౌ) 25-0-0. 100 నెం. ఇతరరకాలు (5 పౌ) రూ.32-8-0.

మదరాసు రేడియో

జూన్ 27 బుధవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; రా॥ 6-50 డి. పి. పిచ్చహరి (నాగస్వరం) మ॥ 1-0; సా॥ 5-30 కే. యస్. నీలకంఠ అయ్యర్. మ॥ 2-10 ఏ. సూర్యనారాయణ. మ॥ 2-30 మాలతి ఏ మీనన్ (వీణ) మ॥3-0 వి. అనంతరామన్. సా॥ 7-15; రా॥ 8-15 జి. సుబ్బులక్ష్మి. రా॥ 10-0 మాలతి రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5 తెలుగులో వార్తలు సా॥ 7 0 శాంతిసమయ సమస్యలు - అంతర్జాతీయ సహకారం - శ్రీ పి. చంద్రశేఖరరెడ్డిచే తెలుగులో ప్రసంగం. 7-45 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0 యల్. ఆర్. నీలమేఘంపిళ్లై (వీణ) సా॥ 6-0 ఏ. ఆర్. రామస్వామి రా॥ 8-0 తమిళనాటకం. రా॥ 10-0 రికార్డులు.

DE-LAC
SPRAY PAINTS.
డీ-లక్ స్ప్రే రంగులు, తినరు
మోటార్లుకు
బోర్డులకు ఉపయోగము.
మాన్యుఫాక్చరర్సు:
పయింబిఫిక్ మాన్యుఫాక్చరింగుకో॥ బొంబాయి
ఆంధ్రజిల్లా ఏజంటు
కొత్తమాస్తు శ్రీ మన్నారాయణమూర్తి, నెల్లూరు

హెూప్ ఇండస్ట్రియల్ అగ్రికల్చరల్ ఎక్జిబిషన్,

గుంటూరు జిల్లా, సీతానగరమువద్ద-కృష్ణాపురి.

17-7-45 మొదలు 28-7-45 వరకు జరుగు కృష్ణా పుష్కరముల సందర్భమున పైప్రదర్శనము జరుపుటకు బ్రహ్మాండమైన యేర్పాట్లు చేయబడుచున్నవి. గవర్నమెంటు తాలూకు అభివృద్ధిశాఖ లన్నియు పాల్గొనును. ఈ సందర్భమున పశుప్రదర్శనము తదితర వినోదములు గూడ యేర్పాటు చేయబడును. ఇప్పటికే అనేకమాకులు, గదులు రిజర్వుచేయబడినవి. మితముగా కొన్నిమాత్రమే ఖాళీగా వున్నవి.

దసలుపట్టి పర్యటకులకు, క్షేరములకుగాను, పురోహితులకు, మంగలివారికి పాకాలు అగ్రక్కివ్వబడును. ఒక్కొక పార్టీషనుకు అద్దె రోజు 1-కి ఒకరూపాయి. ఉచ్చస్థ ఆవరణలో ప్రకటనలకొరకు లైటుతో గాని లైటు లేకుండా గాని, స్థలములు అద్దెకివ్వబడును. మంచి ఆకర్షణీయమైన ప్రకటనలు గల ఫలములు, ప్రదర్శనద్వారములు శృంగారించుకొనవచ్చును.

దుకాణములు, రెస్టారెంట్లు, కాఫీహోటల్లు, సోడా మొదలైన పానీయములు పానులు పెట్టుకొనుటకు మధ్యభాగమున బహిరంగప్రదేశములు కలవు.

పూర్తి వివరములకుగాను పైన అడ్రెసుకు వ్రాసి తెలిసికొనవచ్చును.

స్పెషల్ అసిస్టెంటు యింజనీర్ (పుష్కరం డ్యూటీ)
సీతానగరం, తాడేపల్లి పోస్టు, గుంటూరు జిల్లా.

మీ భావి జీవితం యావత్తు ఇప్పుడు మీరు చేసే పనిపై ఆధారపడి వుంటుంది

మీ భావి జీవితాన్ని సౌభాగ్యవంతం చేసుకోడానికి ఇదే సమయము. ఈ క్రింది వృత్తులలో ఇప్పుడే టెక్నికల్‌గా తరిఫీదును ఉచితముగా పొందండి. శాంతి సమయంలో ఈ తరిఫీదును పొందడానికి వందలకొలది రూపాయలు ఖర్చుచెయ్యాలి. ఇండియా ప్రభుత్వపు టెక్నికల్ ట్రెయినింగు స్కీము మీవంటివారి కోసమే ఉద్దేశించబడింది. తరిఫీదు కాలములో మీకు తగినంత స్టయిపెండు ఇవ్వబడుతుంది. ఇక, తరిఫీదు కాలము పూర్తి అయిన తరువాత ఇండియా రక్షణశాఖలో మంచి జీతంగల టెక్నికల్ ఉద్యోగం ఇవ్వబడుతుంది. మీ నైపుణ్యం, అనుభవం యుద్ధానంతరము సివిల్ పరిశ్రమలలో తప్పనిసరిగ మంచి ఉద్యోగాన్ని ఇప్పించగలవు.

నేడే చేరి మీ అవకాశాల్ని వృద్ధిచేసుకొండి

(ఎ) వడ్రంగి, కమ్మరి, లైన్స్‌మన్, హెల్పర్స్ ఇత్తడి రాగి పనివారు. వెల్డర్లు.

(బి) తాపీ పనివారు, వల్కనైజర్లు.

చేరుటకు యోగ్యతలు.

వయస్సు: 17½ నుండి 30 సంవత్సరములు.

పైన (ఎ) లో తెల్పబడిన పనులలో చేరుటకు తమ స్వభావములో తగినంత విద్యవుండాలి. అంకెలు మొదలైనవి చదువుట, వ్రాయుట తెలియాలి.

(బి) వృత్తులలో చేరుటకు విద్య అక్కరలేదు.

పూర్తి వివరములుగల ప్రాస్పెక్టస్‌కు ఈ క్రింది చిరునామాలకు ఇప్పుడే వ్రాయండి.

ప్రొవిన్షియల్ పబ్లిసిటి అండ్ రిక్రూటింగు ఆఫీసరు,
టెక్నికల్ ట్రెయినింగు స్కీము,
C/o నేషనల్ సర్వీస్ లేబరు ట్రిబ్యునల్,
మందర్ మహల్, కెథెడ్రల్ P. O., మద్రాసు.

AAA 1057

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, Madras.